

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 22 ఆగస్టు 2025






## హమ్మయ్య.. నోటిఫికేషన్ వచ్చిందోచ్..

2లో

- నాలుగు నెలల నిరీక్షణకు తెర..
- ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు
- ఎట్టకేలకు విడుదలైన డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్
- ఈనెల 26వరకు ఆన్లైన్ ధరఖాస్తులకు అవకాశం
- ఓఏఎమ్ఐసీ వైబ్సైట్ ద్వారా రిజిష్ట్రేషన్లు ప్రారంభం
- సింగిల్ మేజర్‌తోనే ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత నాలుగు నెలలుగా డిగ్రీ ప్రవేశాల కోసం జిల్లాలో సుమారు 30వేలమంది విద్యార్థుల నిరీక్షణకు ఉన్నత విద్యా మండలి ఎట్టకేలకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఊపిరిపీల్చు కున్నారు. ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ మాసంలో విడుదలైనా సింగిల్, డబుల్ మేజర్ అంటూ కమిటీని నియమించి కాలయాపన చేసి ఉన్నత విద్యామండలి బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ సబ్జెక్ట్‌కు యూజీలో కొనసాగిస్తూ ప్రవేశాలకు ధరఖాస్తులు చేసుకోవాలని నోటిఫికేషన్లో పేర్కొంది. కాగా పీజీ సెట్, లాసెట్, ఐసెట్ కౌన్సి లింగ్ ప్రక్రియపై ఇప్పటివరకు ఎటు వంటి సమాచారం అందకపోవడంతో అడ్మిషన్లు ఎప్పుడు జరుగుతయో అంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.








## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్** రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం ఉదయం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్, తిరుపతి మున్సిపల్ కమిషనర్,డి ఆర్ ఓ, అడిషనల్ ఎస్పీలు, ఎస్వీ యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ రిజిస్ట్రార్లు,డిపిఓ, డి ఏం అండ్ హెచ్ ఓ,డిటిసి,డిఎస్ఓ, డిఎంసిఎస్, టీటీడీ డిప్యూటీ ఈవో, డిఇఓ, సోషల్ వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ అధికారులు, డిఎస్డిఓ, తిరుపతి రూరల్ అర్బన్ తహసీల్దార్ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లా నందు ఈనెల 24 తేదీ నుండి 26 తేదీ వరకు మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

మిగతా 2లో..



### వాకాడు వద్ద స్వర్ణముఖి బ్యారేజ్‌ను

## సందర్శించిన కలెక్టర్

**వాకాడు, మేజర్‌న్యూస్** వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజ్ ను గురువారం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఇరిగేషన్ ఎస్ ఈ రాధాకృష్ణ,ఈ ఈ బాబుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని గూడూరు నియోజకవర్గం లో గల స్వర్ణముఖి నది మీద ఉన్నటువంటి

మిగతా 2లో..



- ప్రాథమిక హక్కులైనా కూడు గూడు గుడ్డకు కూడా బహుదూరం
- మూడేళ్లుగా చెట్ల కిందే భార్యాబిడ్డలతో ఉంటున్న వైనం
- ఇదీ.. సాక్షాత్తు శ్రీ సిటీ ఉన్న తడాలో దీన కుటుంబ పరిస్థితి...
- చలించిపోయిన ఐడిజే ఎన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్
- రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు వితరణ...

## వీరి జీవనం.. కడు దయనీయం!



5లో

**తడ, మేజర్‌న్యూస్ ...**

వీరి జీవనం కడు దయనీయం.. ప్రాథమిక హక్కులైన కూడు గూడు గుడ్డకు కూడా ఈ కుటుంబం బహుదూరం. ఉన్న గుడిసె కాలిపోవడంతో గత మూడేళ్లుగా చెట్ల కిందే భార్యాబిడ్డలతో ఉంటున్న వైనం. ఇది ఎక్కడో మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో చోటు చేసుకున్న సంఘటన కాదు. సాక్షాత్తు అభివృద్ధికి మారుపేరుగా... పారిశ్రామిక వాడగా దేశంలోనే గుర్తింపు పొందిన శ్రీ సిటీ ఉన్న తడ లో దర్శనమిస్తున్న కుటుంబ దీనస్థితి. వారి జీవన ప్రమాణాల గురించి తెలుసుకున్న ఐడి జేఎన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ చలించి పోయారు. ఇంతలా మూడేళ్లపాటు ఓ కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉంటుందా అని మదనపడ్డారు. తక్షణమే రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను ఆ కుటుంబానికి వితరణగా అందజేశారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని తడ తహసిల్దార్ కు కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని కిరణ్ ఇచ్చిన భరోసాతో వారి కళ్ళల్లో ఆనంద భాష్పాలు జాలువారాయ్...

## రెడ్డివారి చక్రపాణిరెడ్డిని పరామర్శించిన టీడీపీ నాయకులు



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:** శ్రీశైల ఆలయ మాజీ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి కి ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగిన నేపథ్యంలో ఆయన నివాసంలో ఆయనను పరామర్శించిన తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కె.సతీష్ నాయుడు బీజేపీ సీనియర్ నాయకులు నారాయణస్వామి నాయుడు పిచ్చాటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఎమ్.తిరుమలై రెడ్డి రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు పద్మనాభ రాజు సీనియర్ నాయకులు సురేష్ బాబు నాయుడు తదితరులు పాల్గొని పరామర్శించారు.

## మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డికి శ్రద్ధాంజలి..



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు తాటిపర్తి చెంచురెడ్డి కర్మక్రియలకు హాజరయ్యారు. చెంచు రెడ్డి చిత్రపటానికి నివాళులార్పించి వారి కుటుంబ సభ్యులను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యాల అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్** మండల పరిధిలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలిసియున్న ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు నిర్వహించారు. గురువారం ఉదయం ఇఓ నవీన్‌కుమార్ ఆద్వర్యంలో హుండీలు దేవస్థానం ప్రాంగణంలో లెక్కించడం జరిగినది. ఈ హుండి లెక్కింపులో 80 రోజులకు రూ.19,38,902/- ఆదాయం వచ్చినట్లు ఇఓ తెలిపారు. .ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో గూడూరు డివిజన్ ఇఓతోపాటు దేవస్థాన సిబ్బంది, భక్తుల ద్వారా నిర్వహించడం జరిగినది.

## కొడవలూరు దామోదర్ రెడ్డిని పరామర్శించిన నేదురుమల్లి



**వాకాడు, మేజర్‌న్యూస్** వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీకి చెందిన సీనియర్ వైయస్సార్సీపి నాయకులు, వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడవలూరు భక్తవత్సల రెడ్డి మేనమామ, మాజీ విఆర్ఓ పొంగూరు కృష్ణమోహన్ రెడ్డి ఉత్తరక్రియలు వారి స్వగ్రామం బాలిరెడ్డిపాలెం లో ఏర్పాటు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పొంగూరు కృష్ణమోహన్ రెడ్డి ఇంటికివెళ్లి వారి ఉత్తరక్రియలలో పాల్గొని వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించినారు. అనంతరం భక్తవత్సల రెడ్డిని పరా మర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. వారి వెంట వాకాడు, కోట మండల నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

## మునివేల్ శెట్టి భౌతిక కాయానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాళి

**కే వి బి పురం, మేజర్ న్యూస్:** నారాయణవనం లోని నగరు వీధికి చెందిన మునివేల్ శెట్టి పరమపదించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం ఉదయం మృతుని స్వగృహానికి చేరుకొని మునివేల్ శెట్టి భౌతిక కాయానికి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి,తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హమ్మయ్య....నోటిఫికేషన్ వచ్చిందోచ్...

మొదటిపేజీ తరువాయి

**26 వరకు రిజిస్టేషన్ కు గడువు**

విభాగాలలో సింగిల్ మేజర్ సబ్జెక్ట్ దాదాపు 26.755 సీట్లు భర్తీకి ఉన్నత విద్యామండలి అనుమతించింది. అడ్మిషన్ల ప్రక్రియ దాదాపు నాలుగు నెలలు పాటు ఆలస్యం కావడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు కనీసం 50శాతం ప్రవేశాల మార్కు దాటేనా అంటూ అంటూ ఆలోచనలో పడ్డాయి. ఇక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఏడాది 50శాతం అడ్మిషన్లు సైతం కాకపోవడం ఈఏడాది 30శాతం ప్రవేశాలు జరిగేనా అంటూ ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ఈనెల 26 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**అటానమస్ హెూదాలో రెండవ ఏడాది ప్రవేశాలు**

టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీడబ్ల్యూ, ఎసీఎస్, ఎస్వీ ఆర్ట్స్, ఓరియంటల్ డిగ్రీ కళాశాలల్లో బుధవారం నుంచి అడ్మిషన్ల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో పాటు సికింద్రబాద్ లో టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీవీవీఎస్ డిగ్రీ కళాశాలల్లో సైతం అడ్మిషన్లుకు రిజిస్ట్రేషన్ ప్రారంభించారు. ఎస్వీడబ్ల్యూ, ఎస్వీ ఆర్ట్స్, ఎసీఎస్ కళాశాలలు గత ఏడాది అటానమస్ హెూదా పొందాయి. దీంతో 2024-25 విద్యాసంవత్సరంలో తొలి ఏడాది అడ్మిషన్లు జరగగా స్వయంప్రతిపత్తి పొందిన తర్వాత రెండవ ఏడాది 2025-26 విద్యాసంవత్సరానికి ప్రస్తుతం అడ్మిషన్లు జరగనున్నాయి. టీటీడీ కళాశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు మెరిట్, రిజర్వేషన్ల ప్రాతిపదికన ఉచిత భోజన వసతి కల్పించనున్నారు.

**కళాశాలల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు**

డిగ్రీలో ప్రవేశాల కొరకు ఇప్పటికే ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకున్న విద్యార్థుల అప్లికేషన్లను ప్రత్యేక హెల్ప్ లైన్ డెస్కును ఏర్పాటు చేసి ఆయా కళాశాలల అధ్యాపకులు ఆన్లైన్ చేయనున్నట్లు తెలిసింది. ఆఫ్లైన్లో ధరఖాస్తు చేసుకోని అభ్యర్థులు నేరుగా ఓఎండైసీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. లేనిపక్షంలో సంబంధిత కళాశాలలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.

**జిల్లాలో 126 కళాశాలలో అడ్మిషన్లు**

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, టీటీడీ డిగ్రీ కళాశాలల్లో ఎట్టకేలకు ప్రవేశాలకు ప్రారంభం కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు నెట్ సెంటర్లను ఆశ్ర యిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని సుమా రు 128 డిగ్రీ కళాశాలల్లో 21 విభాగాలలో సింగిల్ మేజర్ సబ్జెక్ట్ తో దాదాపు 28,755 సీట్లు భర్తీకి ఉన్నత విద్యామండలి అనుమతించింది. అడ్మిషన్ల ప్రక్రియ దాదాపు నాలుగు నెలలు పాటు అలస్యం కావడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు కనీసం 50 శాతం ప్రవేశాల మార్కు దాటేనా అంటూ అంటూ ఆలోచనలో పడ్డాయి. ఇక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఏడాది 50 శాతం అడ్మిషన్లు సైతం కాకపోవడం ఈ ఏడాది 30శాతం ప్రవేశాలు జరిగేనా అంటూ ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎదురుచూస్తున్నారు.

### వాకాడు వద్ద స్వర్ణముఖి బ్యారేజ్‌ను

# సందర్శించిన జిల్లా కలెక్టర్

మొదటిపేజీ తరువాయి

స్వర్ణముఖి డైవర్షన్ బ్యారేజ్ ను ఎస్.ఈ మరియు బ్యారేజ్ డీ.ఈ లు , గూడూరు సబ్ కలెక్టర్ తో కలిసి సందర్శించడం జరిగిందన్నారు. ఈ బ్యారేజ్ ను 2005 లో నిర్మించడం జరిగిందని సుమారు 20 సంవత్సరాల నుండి సముద్ర తీర ప్రాంతానికి దగ్గరగా ఉన్నందున చాలావరకు రోజువారి నిర్వహణ లోపించడంతో గత కొన్ని సంవత్సరాలుగా వరద ముంపు నిర్వహణ లేకపోవడం వల్ల అదే విధంగా ఇక్కడున్న వాతావరణ పరిస్థితుల వల్ల చాలా వరకు బ్యారేజ్ లో ఉన్నటువంటి ఇనుప పరికరాలు అన్ని కూడా త్రుప్పు పట్టడం వల్ల రెగ్యులర్ ఆయిల్, గ్రీసింగ్ చేయకపోవడం వల్ల చాలా ఇబ్బందులు అయితే ఉన్నాయని అన్నారు. దీని కింద ఆయకట్టు సుమారు గా కోటా, వాకాడు మండలాలలో ఉన్నా యని వాకాడు మండలంలో 9500 ఎకరా లు, కోట మండలంలో 300 ఎకరాలు మొత్తంగా 10 వేల ఎకరాలు దీని కింద ఆయ కట్టు ఉందని అన్నారు. 10 కాస్కా డింగ్ చెరువుల ద్వారా ఈ ఆయకట్టు కు నీటిని సప్లై చేస్తున్నామని అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా తెలుగు గంగ నీరు కూడా బ్యారేజ్ లోనికి వదిలి ఖరీఫ్ పంటకు కూడా వచ్చేల చేస్తూ తద్వారా ఈ ఆయకట్టు కింద ఉన్న రైతులందరికీ సారవంతమైన నేలలు ఉన్నందున కూడా రెండు పంటలు ఖరీఫ్, రబీ లు వచ్చే విధంగా చర్యలు తీసుకు వస్తున్నామన్నారు. ఈ బ్యారేజ్ మరమ్మతులకు 3 కోట్లు అవసరమని అన్నారు. సంవత్సరానికి 10 నుండి 12 లక్షలు నిర్వహణ కు ఖర్చవుతుందని దీని జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. మరమ్మత్తులకు అవసరమైన 3 కోట్లను ప్రభుత్వానికి నివేదించామని వచ్చే సంవత్సరం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటా మని అన్నారు. ఆయకట్టు కింద 10 వేల ఎకరా లు ఉంది కనుక రైతులు ఆందోళన చెందకుండా ఆయకట్టును పరిరక్షించడానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇరిగేషన్ ఎస్.ఈ , రైతులు ఫ్లడ్ బ్యాంక్ కూడా చాల వరకు కోతల కు గురైందని తమ దృష్టికి తీసుకొచ్చారని ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఈకార్యక్ర మంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, డిప్యూటీ తహ సీల్దార్ రఫీ, ఆర్ ఐ అఖిల్ యాదవ్, వాకాడు టీడీపీ మండల అధ్యక్షులు దువ్వూరు మధు రెడ్డి పాల్గొన్నారు.



## కలెక్టర్ తనిఖీ

**చిట్టమూరు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ గురువారం చిట్టమూరు మండలంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని కోగిలి వడ్డీకండ్రిగ సమీపంలో 400 మీటర్ల తెలుగు గంగ కాలువకు సంబంధించి వాదాస్పద భూములపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తెలుగు గంగ కాలవకు ఎల్ఏకి ఇచ్చిన భూ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించారు. గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీనా, తెలుగు గంగ అధికారులు,మండల తాహశిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో మనోహర్ గౌడ్,ఆర్ఐ సుధ,అధికారులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తున్నామని ఆకార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తిరుపతి పట్టణంలో 10 క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 24వ తేదీన తారకరామా స్టేడియం నందు ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. తారకరామా స్టేడియం నందు అథ్లెటిక్స్, కోకో కార్యక్రమాలు, ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ నందు బాక్సింగ్,వెయిట్ లిఫ్టింగ్, బాస్కెట్ బాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ క్యాంపస్ స్కూల్ నందు వాలీబాల్ ఆర్చరీ,శ్రీనివాస స్పోర్ట్స్ కాలేజ్ నందు కబడ్డీ, షెటిల్ బ్యాట్మెంట్,ఆర్ట్స్ కాలేజ్ నందు హాకీ క్రీడలు జరుగుతాయన్నారు ఈ క్రీడా కార్యక్రమాలకు వివిధ జోన్ల నుండి క్రీడాకారులు వారితో పాటు మేనేజర్లు సిబ్బంది అందరూ కలిసి సుమారుగా 1700 మంది వరకు వస్తున్నారని వారికి అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ వారి సిబ్బంది తో క్రీడలు నిర్వహించు ప్రాణంగంలో శానిటేషన్ చేయు విధంగా సూచనలు ఇవ్వాలన్నారు. డీఈవో రాష్ట్ర స్థాయి నుండి వచ్చు విద్యార్థులకు గైడెన్స్ కొరకు స్థానిక పిఈటి మాస్టర్లను, ఫిజికల్ డైరెక్టర్లను కేటాయించాల్సిందిగా ఆదేశించారు. వివిధ జోన్ల నుండి విచ్చేయు క్రీడాకారులను బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ నుండి వారికి కేటాయించిన ప్రదేశాలకు వారిని తరలించుటకు తగిన రవాణా ఏర్పాట్లను డి ఇ ఓ, డి టి సి లు సమన్వయంతో ఏర్పాట్లను చేయాలన్నారు. క్రీడా మైదానాల వద్ద అంబులెన్సులను ఉంచాలని, క్రీడలు జరుగు ప్రదేశాలలో. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని డి ఎంహెచ్ ఓ ని ఆదేశించారు. జోనల్ నుండి విచ్చేయు క్రీడాకారులకు భోజనవసతులు, రాత్రి బస వసతులను కల్పించాలని తెలిపారు. కార్యక్రమాలకు విచ్చేయు వారందరికీ కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేయూలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ జోన్ల నుండి విచ్చేయు క్రీడాకారులకు యూనివర్శిటీలందు మహిళలకు, పురుషులకు వేరువేరుగా రూములను కేటాయించి వారికి తగిన ఏర్పాట్లను చేయవలసినదిగా ఎస్వీ,మహిళా యూనివర్సిటీ రిజిస్ట్రార్లకు సూచించారు. మహిళా క్రీడాకారులకు మహిళా పోలీసులచే బందోబస్త్ చేయాలని అడిషనల్ ఎస్పీ ని ఆదేశించారు. క్రీడా మైదానంలో క్రీడాకారులకు విచ్చేయు వారందరికీ త్రాగునీటి సౌకర్యం కల్పించాలని స్పోర్ట్స్ అథారిటీ అధికారులను ఆదేశించారు. క్రీడలకు, క్రీడాకారులకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను జిల్లా జాయింట్ కలెక్టర్ పర్యవేక్షించి, కోఆర్డినేట్ చేయాలన్నారు. ఈ జూమ్ కాన్ఫిరెన్స్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్,మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి నర్సింహులు, చిత్తూరు ,తిరుపతి స్పోర్ట్స్ అథారిటీ అధికారులు బాలాజీ, శశిధర్, డిటిసి మురళీమోహన్, డిఎంహెచ్వో బాలకృష్ణ నాయక్,డిఇఓ కుమార్, తహసీల్దారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంగుంది కోట అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**- ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పం ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, కుప్పం మాజీ ఎంపీపీ డా. వెంకటేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసి కంగుంది కోట ప్రాంతాన్ని సందర్శించారు.సందర్శన అనంతరం నిర్వహించిన సమావేశంలో కోట చుట్టూ రోడ్లు, పార్కింగ్, లైటింగ్, పర్యాటక సౌకర్యాలు, సుందరీకరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.కుప్పం ప్రాంత చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతను ప్రతిబింబించేలా ప్రాజెక్టులు రూపొందించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా పి.ఎస్. మునిరత్నం మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి దృష్టి కుప్పం అభివృద్ధి పైనే ఉందని..కంగుంది కోటను పర్యాటక ఆకర్షణీయ స్థలంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజల సలహాలు,సూచనలు కూడా ప్రాధాన్యతగా తీసుకుంటాం అన్నారు.సమావేశంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# జగన్నాధపురం గిరిజన కాలనీలో వైద్య పరీక్షలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం కత్తిరి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గోపిశెట్టిపల్లి సచివాలయం సంబంధించిన జగన్నాధపురం గిరిజన కాలనీలో మండల వైద్యాధి కారి భువనేశ్వరి ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య పరీక్షలు క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ కూడా వైద్య సేవలు అందించడమైనది. ముఖ్యంగా ఈసీజీ, రక్త పరీక్షలు, షుగర్ పరీక్ష ,బీపీ పరీక్ష, హిమోగ్లోబిన్ పరీక్ష, లు మొదలగు.. అన్ని పరీక్షలు పెద్ద మొత్తంలో నిర్వహించి ప్రజలకు మంచి వైద్య సేవలు అందించడమైనది అలాగే వారికి మందులు సిరప్ పంపిణీ చేయడమైనది. సర్పంచ్ చిన్న, మండల అభివృద్ధి అధికారి చంద్రమౌళి సందర్శించి ప్రజలకు. రోడ్డు సౌకర్యం, మరియు వారికి అవసరమైనటువంటి ముఖ్య వనరులు గురించి, మరియు ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించడం అయినది.

ప్రజలకు తగు సూచనలు ఇవ్వడం అయి నది. ఈ కార్యక్రమానికి, పర్యవేక్ష కులు త్యాగు, చంద్రవల్లి, ఎం. ఎల్.హెచ్.పి జోత్స్నా, పవిత్ర, రేఖ, అలాగే ఏఎన్ఎం జ్యోతి, మునేశ్వరి, మరియు ఆశా కార్యకర్తలు, పాల్గొనడం అయినది.

## పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 58 వవారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాలు కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, తొట్టంబేడు మండలం ప్రధాన కార్యదర్శి దినేష్, మనీ,నవీన్, మునిచంద్ర, చందు, సాయి, ముని కుమార్ , రాజా, ముని వీర మహిళ బత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ బంగారం కుదవ పెట్టి మూడు లక్షల టోకరా

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** నకిలీ బంగారు నగలు తాకట్టు పెట్టి మూడు లక్షల నగదు ఓ వ్యక్తి పరారైన ఘటన కార్వేటినగరం లో చోటుచేసుకుంది. ఏఎస్ఐ శివశంకర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉంది. కార్వేటినగరం మండలం కోటార్వేడు పెద్ద దళితవాడకు చెందిన రాజేష్ కార్వేటి నగరంలో హెచ్ ఆర్ ఆర్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. రాజమండ్రి కి చెందిన వంశీ కార్వేటినగరంలో వేణుగోపాల్ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు అప్పుడు బ్యాండ్ కొట్టడానికి వచ్చి ప్రతిరోజు రాజేష్ దుకాణంలో భోజనం చేసి అతడితో పరిచయం పెట్టుకున్నాడు. ఇటీవల రాజేష్ వద్దకు వచ్చి తన వద్ద బంగారు నగలు ఉన్నాయని అత్యవసరంగా మూడు లక్షలు కావాలని తాను మళ్ళీ వచ్చినప్పుడు నగలు తీసుకుంటాయని నమ్మించి నకిలీ నగలు ఇచ్చి మూడు లక్షల రూపాయలు తీసుకుని పరారయ్యాడు. బాధ్యతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సినీ నిర్మాత త్రివిక్రమ్‌కు వీడ్కోలు పలికిన అంజూరు చక్రధర్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని గురువారం హైదరాబాద్ కు ప్రయాణం అవుతున్న సినీ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ ని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, అంజూరు చక్రధర్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రసాదాలు అందజేసి వీడ్కోలు పలకడం జరిగింది.

## ఏఎంసి మార్కెటింగ్ కమిటీ నియామకం

**తడ, మేజర్ న్యూస్:** స్థానిక నూతన వ్యవసాయ మార్కెటింగ్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది గౌరవ చైర్మన్గా ఎమ్మెల్యే నిలవల విజయశ్రీ, చైర్మన్, వైస్ చైర్మన్ గా ఆకుతోట రమేష్ , ఓడూరు రవీంద్ర రెడ్డినీ, సభ్యులుగా బి గుణసుందరి, షేక్ షబ్బీర్, టి బాబు, వి మునిరత్నం, హెచ్ భూషణం, వి చంద్రశేఖర్, వై యామిని, నాగేశ్వరరావు, బి కస్తూరమ్మ, వి సుజాత, బి ఏకాంబరం, ఏ బాలాజీ, ఏ సుబ్బరాజు, తడ పిఎసిఎస్ అధ్యక్షులు, సూళ్లూరుపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాకులు, కొండూరు సర్పంచి, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారిని నియమించారు.

# విద్యార్థులకు అనుకూలంగా శ్రీకాళహస్తి నుండి ఆర్టీసీ బస్సు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో శ్రీకాళహస్తి ఇంజనీరింగ్ విద్యార్థులు విద్యార్థినిలు వారి సమస్యలు తెలియజేశారు. శ్రీకాళహస్తి నుండి ఇంజనీరింగ్ కళాశాల కరకంబాడి మీదగా తిరుపతి పోవుటకు బస్సు కావాలని విద్యార్థులు కోరడం జరిగింది. వెంటనే శాసనసభ్యులు స్పందించి శ్రీకాళహస్తి డిపో మేనేజర్ వారి కార్యాలయానికి ఫోన్ చేసి పేద ఇంజనీరింగ్ కళాశాలు మీదుగా బస్సు నడపాలని చెప్పడం జరిగినది వెంటనే శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో మేనేజర్ శాసనసభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీసీ డిపో మేనేజర్ వారి సహాయ సహకారాలతో ఈరోజు ఉదయం 7 గంటలకు శ్రీకాళహస్తి నుండి కరకంబాడి మీదుగా ఇంజనీరింగ్ కళాశాలకు బస్సును ప్రారంభించిన ఎం సుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు శ్రీకాళహస్తి నుండి కరకంబాడి

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

**- పారిశుద్ధ కార్మికులకు అభివృద్ధికి కృషి**
**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘం పరిధిలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, పారిశుద్ధ్య కిట్లును శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పురపాలక సంఘాన్ని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, పారిశుద్ధ్య కార్మికులకు ఆధునిక యంత్రాలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని, శ్రీకాళహస్తి పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి కావలసిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాకట్టు వ్యాపారుల దోపిడిని అరికట్టాలి

**- పేదలను దోపిడీ నుండి రక్షించాలి**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రామకుప్పంమండలంలో జై లక్ష్మి బ్యాంకర్స్ నగలు తాకట్టు వ్యాపారులు రెచ్చిపోతున్నారు పేదల అవకాశాలే ఆసరాగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ దోచుకుంటు న్నారు. ముక్కు పిండి మూడు రూపాయల నుంచి ఐదు రూపాయలు దాకా వడ్డీలు వసూలు చేస్తే పేదలను దోచుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా వడ్డీలు వసూలు చేస్తే లక్షల పోగేసు కుంటున్నారు. పేదలను బలి చేస్తున్నారు. పేదలు అవసరాల కోసం బంగారు నగలను స్థానిక తాకట్టు వ్యాపారుల పెడుతున్నారు. తక్కువ వడ్డీకే డబ్బులు ఇస్తామంటూ నమ్మ పలుకుతున్నారు అవసరాలకు నగలు తాకట్టు అనంతరం పేదలకు చుక్కలు చూపిస్తున్నారు. వడ్డీ పైసా తగ్గించకుండా పేదల నడ్డి విరుస్తున్నారు. వారు విధించిన గడువుకు రోజు దాటిన బంగారు నగలు ఇవ్వమంటూ తేగేసి చెబుతున్నారు. తాకట్టుదారు ప్రమేయం లేకుండానే నగలను మాయం చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు తాకట్టు వ్యాపారుల దోపిడీ నుంచి ప్రజలను రక్షించాలని కోరుతున్నారు ఉన్నతాధికారులు తాకట్టు వ్యాపారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతున్నారు.

# టీపీ కోట రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించండి..ఎమ్మెల్యే

**- పాలమంగళం బ్రిడ్జ్ పూర్తి చేయాలి, దాసుకుప్పం బైపాస్ నిర్మించాలి**
**- ఆర్ అండ్ బి ఎస్ఈ రాజా నాయక్ తో ఎమ్మెల్యే ఆదిమూలం**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం నుండి వయా టీపీ కోట మీదుగా చినపాండూరు వరకు రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆర్ అండ్ బి ఎస్ఈ రాజా నాయక్ ను కోరారు.గురువారం మధ్యాహ్నం అండ్ బి ఎస్ఈ రాజా నాయక్ తో కలిసి నారాయణవనం, పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో సుడిగాలి పర్యటన చేసి దుస్థితిలో ఉన్న రోడ్లను పరిశీలించారు. మొదటగా ఎమ్మెల్యే, అండ్ బి ఎస్ఈ నారాయణవనం మండలం పాలమంగళం చేరుకొని అరుణ నది పై 90 శాతం పూర్తయిన బ్రిడ్జి ని పరిశీలించారు.వర్షం వచ్చే ప్రతిసారి నదిలో నీరు ప్రవహించి నదికి అవతలి గ్రామాల ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి అవస్థలు పడుతున్నారని, 90 శాతం నిర్మాణం పూర్తయిన ఈ బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు పూర్తి చేసి త్వరితగతిన ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు.అక్కడ నుండి పిచ్చాటూరు మండలం రామగిరి చేరుకొని గత ఏడాది నిర్మాణం పూర్తిచేసిన వాలీశ్వర స్వామి ఆలయ రోడ్డును వారు సందర్శించారు.ఈ రోడ్డు కలెక్టర్ గ్రాంటు లో నిర్మించామని, అయితే ఇప్పటి వరకు కాంట్రాక్టర్ కు బిల్లు చెల్లించ లేదని, ఈ సమస్యను పరిష్కరించాలని ఆర్ అండ్ బి ఎస్ఈ రాజా నాయక్ ను ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు.అక్కడ నుండి నాగలాపురం చేరుకొని దుస్థితిలో ఉన్న టీపీ కోట రోడ్డు ను పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో ఆర్ అండ్ బి డీఈ అమర్నాద్ రెడ్డి, ఏఈ ఇజ్రాయిల్, కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్యకు స్పందన

# కాలువ పై అక్రమ నిర్మాణాన్ని తొలగింపు



**కుప్పం, మేజర్‌న్యూస్:** సూర్య దినపత్రికలో బుధవారం ప్రచురితమైన "కాలువ పై అక్రమ నిర్మాణం పట్టించుకోని అధికారులు" వార్తకు అధికారులు దిగివచ్చారు. కొంతమంది అక్రమార్కులు కుప్పం చెరువు కట్ట కింద లక్షలాది రూపాయల విలువ చేసే కాలువను ఆక్రమించేందుకు కొంతమంది అక్రమార్కులు యత్నించారు.దీని పై స్థానికుల సమాచారం మేరకు సూర్య దినపత్రికలో పలుమార్లు కథనాలు వచ్చింది.తాజాగా బుధవారం "కాలువ పై అక్రమ నిర్మాణం పట్టించుకోని అధికారులు" ప్రచురితం కావడంతో పెద్ద ఎత్తున కుప్పం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. విషయం ఉన్నతాధికారులుకు తాకడంతో అధికారులు దీని పై తీవ్రంగా స్పందించారు.జిల్లా అధికారుల హెచ్చరికలతో స్థానిక అధికారులు గురువారం ఉదయమే ఆక్రమిత స్థలానికి చేరుకుని అక్రమ కట్టడాలను నిలుపుదల చేశారు. ఇప్పటికే మోల్డింగుకు సిద్ధం చేసుకున్న ఇనుప కంబీలను, రాళ్లను తొలగించి ఇది ప్రభుత్వ భూమని ఇక్కడ ఎవరూ నిర్మాణాలు చేపట్టరాదని అక్రమార్కులను హెచ్చరించారు. దీంతో సూర్య చొరవ వల్ల లక్షలాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమి కాలువను అన్యాక్రాంతం కాకుండా అడ్డుకట్ట పడింది.దీంతో లక్షలాది రూపాయల ప్రభుత్వ



భూమిని సూర్య దినపత్రికలో వరస కథనాలతో అన్యాక్రాంతాన్ని అడ్డుకట్టు వేసిన సూర్య పత్రికను కుప్పం జనం అభినందించడం జరిగింది.

**ఆక్రమణలకు దిగితే కఠిన చర్యలు:** కమిషనర్ శ్రీనివాసరావు కుప్ప మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా ప్రభుత్వ భూములను, వంకలు, వాగులును, డీకేటి భూములను ఆక్రమించుకొని ఇతర కార్యకలాపాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు హెచ్చరించారు.కాలువను ఆక్రమించిన ప్రదేశానికి గురువారం ఉదయాన్నే మున్సిపల్ సిబ్బందిని పంపించి ఆక్రమణను తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ భూములను అన్యాక్రాంతానికి గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గిద్దలూరు వద్ద ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

**- 26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం - ఒక మోటారు సైకిల్ సీజ్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రకాశం జిల్లా గిద్దలూరు ఫారెస్ట్ డివిజన్ లో ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి 26 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో కడప సబ్ కంట్రోల్ ఆర్ఎస్ఐ పీ. నరేష్ టీమ్ బుధవారం రాత్రి నుంచి ప్రకాశం జిల్లా గిద్దలూరు ఫారెస్ట్ రేంజ్ లోని బెస్తవారిపేట అటవీ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. వీరు గుంతపల్లి బీటు పరిధిలో చేరుకొనే సరికి అక్కడ ఒక మోటారు సైకిల్ వద్ద కొంతమంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని సమీపించడంతో, పోలీసులను చూసి పారిపోసాగారు. అయితే వారిని వెంబడించిన టాస్క్ ఫోర్స్ సిబ్బంది ముగ్గురిని పట్టుకున్నారు. వారిని విచారించడంతో అక్కడే కల్వర్టు కింద దాచి ఉంచిన 26ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని ప్రకాశం జిల్లా వాసులుగా గుర్తించారు. వారిని దుంగలు



మోటారు సైకిల్‌ను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ముగ్గురుని డిఎస్పీ శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ శ్రీనివాస్ విచారించగా, హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యం రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 75 శాతం రాయితీపై మొక్కజొన్న, జొన్నగడ్డి విత్తనాలు పంపిణీ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** 75 శాతం రాయితీ ధరలపై రైతులకు మొక్కజొన్న, జొన్న గడ్డి విత్తనాలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచినట్లు తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఇరుగుళం పశు వైద్యాధికారి డాక్టర్ దయాకర్ పేర్కొన్నారు.మొక్కజొన్న గడ్డి విత్తనాల సంబంధించి ఒక కేజీ ధర 68 రూపాయలు కాగా,ఇందులో 51 రూపాయలు సబ్సిడీ పోను రైతుల కేజీకి 17 రూపాయలు చెల్లించాలన్నారు. సబ్సిడీ పోను ఐదు కిలోల మొక్కజొన్న గడ్డి విత్తనాల బ్యాగు 85 రూపాయలు రైతులు చెల్లిస్తే సరిపోతుంది అన్నారు. అలాగే జొన్న గడ్డి విత్తనాలు ఒక కిలో 92 రూపాయలు కాగా ఇందులో సబ్సిడీ 69 రూపాయలు ఫోను ఒక కిలో 23 రూపాయిలు చెల్లించాలన్నారు.అదే ఐదు కిలోల బ్యాగుకు 115 రూపాయలు రైతులు చెల్లించాల్సి ఉందన్నారు.ఈ గడ్డి విత్తనాలు వారి వారి పొలాల్లో చల్లుకొని గడ్డిని పెంచుకుంటే పశువుల దానాకు ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం జొన్న గడ్డి విత్తనాలు 500 కిలోలు,మొక్కజొన్న గడ్డి విత్తనాలు 1000 కిలోలు అందుబాటులో ఉందన్నారు.ఆధార్ కార్డు తీసుకొచ్చి సబ్సిడీ ధరలపై మొక్కజొన్న, జొన్న గడ్డి విత్తనాలను తీసుకోవచ్చు అన్నారు.ఈ సదవ కాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉపాధ్యాయుల బదిలీలకు దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలో అంతర్జిల్లాల బదిలీలకు సంబంధించి అర్హులైన ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయులు బదిలీల కోసం దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు ఈనెల 24వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

## డ్రోన్ కు చిక్కిన జోదరులు... రూ.13.890 నగదు స్వాధీనం

**- 7 సెల్ ఫోన్లు రెండు ద్విచక్ర వాహనాలు సీజ్**
**పేకాట స్థావరంపై డ్రోన్ తో ఇంటిలిజెన్స్ సీఐ నిఘ**

అటవీ ప్రాంతంలో కొందరు జూదం ఆడుతున్నారని సమాచారంతో ఇంటిలిజెన్స్ పోలీసులు డ్రోన్ కెమెరాతో జూదారులను పట్టుకున్న సంఘటన కల్లూరు సర్కిల్ పరిధిలోని రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చిత్తూరు ఇంటెలిజెన్స్ సీఐ సూర్యనారాయణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గానుగచింత గ్రామ పంచాయతీలోని జగడంవారి పల్లి అటవీ ప్రాంతంలో నిత్యం జూదం ఆడుతున్నారని స్థానిక పోలీసులకు తెలిసిన పట్టించుకోవడంలేదని కొందరు స్థానికులు ఇంటిలిజెన్స్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీనితో ఇంటిలిజెంట్ సిఐ సూర్యనారాయణ రంగంలోకి



దిగారు. చిత్తూరు నుంచి వచ్చిన పోలీస్ సిబ్బంది జూదారులను పట్టుకునేందుకు రహస్యంగా తరలివచ్చారు. అయితే అక్కడ అటవీ ప్రాంతం కావడంతో జోదరులను పట్టుకునేందుకు కష్టంగా మారింది. దీనితో డ్రోన్ కెమెరా సహాయంతో మామిడి తోటలో జూదం ఆడుతున్న ఎస్. మురళి(44) గానుగచింత నగరి, జి.రెడ్డి ప్రసాద్(34) గానుగచింత జగడం వారి పల్లి, ఎ. విశ్వనాథ(45) చంద్రగిరి టౌన్, ఎన్. షౌకత్ ఆలీ(44) పెద్దమల్లెల కప్ప,ఎ. ఆనంద్ (31) కె.వి పల్లి, కె.రమణారెడ్డి(63) గానుగచింత కాకులారంపల్లి, కె.రెడ్డప్ప (45) గానుగచింత ముప్పిరెడ్డిగారి పల్లి వారిని అరెస్ట్ చేశారు. వీరి నుండి రూ. 13.890 నగదును,7 సెల్ ఫోన్లు రెండు ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సూర్యనారాయణ గురువారం తెలిపారు.



## ఆక్రమణ రేషన్ బియ్యం పట్టివేత

**గుడిపాల మేజర్ న్యూస్.:** గురువారం రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ రామ్మోహన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. గంగాసాగరం వద్ద అక్రమ బియ్యం పట్టి ఇద్దరు అరెస్టు అయినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.గంగసాగరం కు చెందిన రాజేష్ అను వ్యక్తి,190 రామాపురం పంచాయతీ, అరుళపురం లో అలెక్స్ అను అతని గోడౌన్ ను అద్దెకు తీసుకొని తమిళనాడు నుండి రేషన్ బియ్యంను కొని ఇక్కడ పెట్టుకొని, ఇక్కడ నుండి పలమనేరు మరియు బంగారుపేట కు ఎక్కువ రేటుకు అమ్ముతున్నాడనే సమాచారం మేరకు, తమిళనాడు నుండి పూర్ణ అను అతను ఆటో లో రేషన్ బియ్యం తీసుకొని వచ్చి అమ్ముతుండగా దాడి చేసి, పూర్ణ నీ మరియు రాజేష్ ను అరెస్ట్ చేసి, 900 %న్త్ర% ల రేషన్ బియ్యంను, ఒక ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది.. ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

## మోటార్ల వైర్లు చోరీ దొంగ అరెస్టు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మోటార్లకు అమర్చిన వైర్లను దొంగతనంగా కత్తిరించి అమ్ముకుంటున్న ఉదయ్ కుమార్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. మండలంలోని పలుచోట్ల మోటారు వైర్లను దొంగతనం చేసి వాటిని కత్తిరించి, కాల్చి వాటిలోని కాపర్ ను అమ్ముకుంటున్న ఉదయ్ కుమార్ ను అరెస్టు చేసి అతని నుండి ఒక లక్ష రూపాయలు విలువ గల కాపరువైరును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. నిందితుని రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు.




## మాస్టర్ ప్లాన్ రోడ్లను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని గోదా దేవి మార్గంలో భూమి.కోల్పోయిన వారి స్థలాలను గురువారం సాయంత్రం కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి టిడిఆర్ బాండ్లు మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఆన్లైన్ ద్వారా అధికారులు దరఖాస్తులను పరిశీలించారు. అందులో భాగంగా గురువారం సాయంత్రం కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలసి గోదా దేవి మార్గంలోని 10 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ రాధా రెడ్డి, డీసీపీ ఖాన్, ఎసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, టిపీఎస్ వంశీ, తదితరులు ఉన్నారు.



## నేడు తిరుపతిలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పర్యటన

**- రాయలసీమ జిల్లాల సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో**
**ప్రాంతీయ సదస్సులో పాల్గొననున్న మంత్రి డా.స్వామి**

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పర్యటించనున్నారు. నేడు ఉదయం 10.30 గం.ల నుంచి మ.2.30 గం.లకు వరకు తిరుపతి లోని కచ్చపి ఆడిటోరియం నందు ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించే రీజనల్ కాన్ఫరెన్స్ లో మంత్రి పాల్గొంటారు. అనంతరం మ. 3 గం.లకు బైరాగి పట్టెడలో నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రారంభిస్తారు.

## ట్యాంక్ బండ్ పై బస్ షెల్టర్ నిర్మించండి

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని పుంగమ్మ చెరువు కట్టపైన శంకర్రాయలపేట – రామసముద్రం వెళ్లే రెండు రహదారులపైన బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. నిత్యం వందలాది మంది విద్యార్థులు, ప్రజలు పుంగనూరుకు రాకపోకలు సాగిస్తుంటారు. బస్సు స్టాపింగ్ టఉన్న ప్రాంతంలో బస్ షెల్టర్లు లేకపోవడంతో ఎండకు, వర్షాలకు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చెరువులో నీరు ఉండటం , ఆప్రాంతంలో షెల్టర్లు లేకపోవడంతో చెరువు వంతెన గోడల పైన విద్యార్థులు కుర్చోవడం జరుగుతోంది. అలాంటి సమయంలో ప్రమాదాలు ఊహించలేమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం అధికారులు చర్యలు తీసుకుని షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.





## నాయుడుపేట సాగర్ మాల రోడ్డు పనులను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

**నాయుడుపేట, మేజర్ న్యూస్** నాయుడుపేట సాగరమాల రోడ్డు పనులను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పరిశీలించారు. నాయుడుపేట మండల పరిధిలోని కాపులూరు సమీపంలో జరుగుతున్న సాగర్ మాల రోడ్డు పనులను తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ గురువారం పరిశీలించారు. కలెక్టర్ వెంకటేశ్వర్ రోడ్డు పనులను పరిశీలించేందుకు వచ్చారన్న సమాచారం అందుకున్న రైతులు ఆయన వద్దకు చేరుకొని పొలాల వద్దకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్డు విషయమై జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలియజేశారు. అలాగే రైతులకు చెల్లించాల్సిన భూ పరిహారం ఇప్పించేలా చూడాలని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి కి, నాయుడుపేట తాసిల్దార్ రాజేంద్ర కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ పి డి చౌదరి,రైతులు సన్నారెడ్డి హరినాద్ రెడ్డి,కామిరెడ్డి విజయసారధి రెడ్డి,కామిరెడ్డి మధుసూదన్ రెడ్డి,నల్లారెడ్డి మధుసూదన్ రెడ్డి,ఎం భాస్కర్,కె. సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేటి పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే కఠోరమైన శ్రమ అవసరం

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నేటి పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే కఠోరమైన శ్రమ అవసరం అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని ఎన్ పి ఎస్ సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో పూతలపట్టు ఎంఎల్ఏ కె. మురళి మోహన్ తో కలసి ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్ భవన నిర్మాణ శంఖుస్థాపన, భూమి పూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛుడా ఛైర్మన్ కఠారి హేమలత, దాతలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో సావిత్రమ్మ డిగ్రీ కళాశాలలో అదనపు సౌకర్యాలు కల్పించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా బాలికల బిసి హాస్టల్ నిర్మాణం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వ రంగంలో నాణ్యమైన మౌలిక సదుపాయాల కల్పన మరింత జరగాల్సిన అవసరముందని, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో సాధ్యమవుతుందన్నారు. తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఎన్ పి ఎస్ సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల పై గల విశ్వాసంతో ఈ ఆర్థిక సంవత్సరంలో 200 కు పైగా విద్యార్థులు కళాశాలలో చేరారని తెలిపారు. ఇందుకు అనుగుణంగా వసతులు ఏర్పాట్లు పూర్తి చేయాలసిన అవసరం ఉందని, కళాశాల ప్రిన్సిపల్ తో సమన్వయం చేసుకుని కళాశాలను మరింత మెరుగ్గా అభివృద్ధి చేస్తామన్నారు. విద్యాలయాలలో వసతుల లేమి, కుటుంబ, ఆర్థిక ఇబ్బందులు విద్యార్థి అభ్యున్నతికి అడ్డంకులు కావని, విద్యార్థులు ఖాళీ సమయంలో విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని, అట్టడుగు స్థాయి వర్గాలకు చెందిన కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులు ఉన్నత స్థాయిని సాధిస్తున్నారన్నది గుర్తుంచుకోవాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ రంగం లోని దాతలు ముందుకు వచ్చి చిత్తూరులో ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం భవన నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని, ఇది శుభపరిణామమన్నారు. ప్రపంచానికి వెలుగునిచ్చేది చదువు, జ్ఞానమని నమ్మిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మించనున్న బిసి బాలికల వసతి గృహ నిర్మాణానికి అనుమతుల మంజూరులో చొరవ చూపడంతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్న వెంకటేశ్వర చౌదరి, తేజోమూర్తి, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే తండ్రి గురజాల చెన్నకేశవులు నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర, హిందీ లెక్చలర్ శషా అక్తర్, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీరి జీవనం కడు దయనీయం

(మొదటిపేజీ తరువాయి)

ఓసారి ఆ కుటుంబ దీనగాధను పరిశీలిస్తే.. కాసింఖాన్ కండ్రిగ గ్రామంలో నివసిస్తున్న తుపాకుల సుధాకర్, శాంతి లకు నలుగురు సంతానం. వారిలో ముగ్గురు మగ పిల్లలు ఒక ఆడబిడ్డ. అయితే ఈ కుటుంబంలో గత మూడు సంవత్సరముల క్రితం ఇల్లు కాలిపోవడంతో అప్పటినుండి గూడు నిర్మించుకునే స్తోమత లేక ఆ కుటుంబం చెట్ల కింద కటిక నేలపైనే ఏదో కొంత కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. అయితే ఆ కుటుంబంలో ఒక బాలుడికి పుట్టుకతో పోలియో కావడంతో నడవలేని స్థితిలో ఉన్నప్పటికీ ఆ బాలుడికి ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయం కూడా అందడం లేదు. కనీసం అంగనవాడి సిబ్బంది కూడా అటువైపు కన్నెత్తి చూసిన దాఖలు కూడా లేవని స్పష్టంగా తెలుస్తుంది. ఎందుకంటే ఆ కుటుంబంలో ఉన్న చిన్న పిల్లలకు అంగన్వాడీ ద్వారా అందవలసినవి అందటం లేదని, అసలు నిరుపేద పిల్లల పేర్లు అంగనవాడి స్కూల్లో నమోదు కూడా కాలేదని వారికి ఇల్లు కాలిపోయిన సమయంలో ఇంటి పెద్దలకు ఆధార్ కార్డు లు కాలిపోవడంతో అప్పటినుండి ఇప్పటివరకు ఆధార్ కూడా లేకపోవడంతో ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదని అదేవిధంగా వికలాంగు పిల్లవాడికి, మిగిలిన పిల్లలకు కూడా ఆధార్ కార్డులు లేవని వాపోయారు. వీరి వద్ద కేవలం రేషన్ కార్డు మాత్రమే ఉండడంతో ఆ రేషన్ కార్డు ద్వారా వచ్చే 15 కిలోల బియ్యం తీసుకొని నలుగురు పిల్లలను పోషిస్తున్నామని మీడియా ముందు వాపోయారు. విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్ సభ్యులు ఆ గ్రామానికి చేరుకొని అక్కడ వారి పరిస్థితిని గమనించి ఆ కుటుంబాన్ని చూసి చలించిపోయారు మీకు అండగా మేముంటాం మీరు భయపడొద్దు ధైర్యంగా ఉండండి అని ఐడిజెఎన్ అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. దీంతోపాటు ఆ కుటుంబ సభ్యులకు రెండు బస్తాల బియ్యం కూరగాయలు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు ఆ కుటుంబానికి అందించారు. ఇంత జరుగుతున్న తడ మండల రెవెన్యూ అధికారులు మండల అధికారులు ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి తెలిసి పోలేదా తెలియక పోలేదా అని విమర్శలు వెలుగుతున్నాయి. ఆ నిరుపేద కుటుంబ సభ్యులు నుండి ఐడిజెఎన్ అధ్యక్షుడు విషయం తెలుసుకుని వెంటనే తడా తహసిల్దార్ కు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చారు. స్పందించిన తహసిల్దార్ ఎం. శరత్ బాబు ఆ కుటుంబ వివరాలను తెలియపరచండి వెంటనే వారికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అందుకు తహసిల్దార్ కు ఐ డి జే ఎన్ అద్యక్షులు, సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పి4 విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిరుపేదలను ఆదుకోవాలని, ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి నిరుపేదలను గుర్తించి వారికి అండగా ఉండాలని ఐడిజేఎన్ అధ్యక్షులు డి కిరణ్ కుమార్ కోరారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వాల్ పేపర్‌ను ఆవిష్కరించిన కూరపాటి శంకర్ రెడ్డి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు య్నొక్క వాల్ పేపర్‌ను సత్యవేడు నియోజకవర్గం పార్టీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శంకర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు సతీష్ నాయుడు, పిచ్చాటూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, కే వి బి పురం మండలం అధ్యక్షుడు రామానుజులు నాయుడు, వాణిజ్య విభాగపు టిడిపి ఉపాధ్యక్షుడు బాలరాజు ,జనసేన పార్టీ లీడర్ ఎన్ సుగంధర్, మరియు సురేష్, అగస్టీన్, అమృత్, కేవీబీ పురం మండలం జనసేన పార్టీ మండల్ ఇన్చార్జి థామస్, అభిమానులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## గదిలో మరిచిపోయిన వస్తువులు తిరిగి భక్తుడికి అప్పగింత

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలోని కృష్ణ సదన్ విశ్రాంతి గృహంలో ప్రకాశం జిల్లాకు చెందిన కల్లూరి వెంకట సుబ్బారావు అనే భక్తుడు గురువారం గదిలో మరిచిపోయిన పర్సు, రూ.1.10 లక్షలు విలువైన 12 గ్రాముల బంగారు బ్రాస్ లెట్, చేతి గడియారాన్ని టీటీడీ సిబ్బంది తిరిగి అప్పగించారు.ఈ సందర్భంగా కృష్ణ సదన్ లో అటెండర్ గా పని చేస్తున్న మహీధర్ రెడ్డికి సదరు భక్తుడు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పద్మావతి విచారణ కార్యాలయం సూపరింటెండెంట్ విజయ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పరశరామేశ్వర స్వామి సేవలో దేవాదాయ డిప్యూటీ కమిషనర్



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుడిమల్లం శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ పరుశురామేశ్వర స్వామి సేవలో దేవాదాయ డిప్యూటీ కమిషనర్ మేడిపల్లి విజయరాజు దర్శించారు, వారికి ఆలయ మర్యాదలతో ఆలయ కార్యనిర్వాహణాధికారి స్వాగత ఏర్పాట్లు చేసి స్వామి అమ్మవారి దర్శనం కానించి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ బత్తలగిరి నాయుడు, ఆలయ అర్చకులు యోగేంద్ర పవన్ కుమార్ శర్మ సిబ్బంది పాల్గొన్నారు.

## శమీ పతి యాదవ్ ఏఎంసి ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం



**పుంగనూరు, మేజర్‌న్యూస్ :** ఏ.ఎం.సి నూతన ఛైర్మన్ ప్రమాణ స్వీకారం శుక్రవారం జరగనుంది.ప్రమాణ స్వీకారమహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు రాంప్రసాద్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గం ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి హాజరుకానున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు సి.వి.రెడ్డి , పోలీస్ గిరి ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణమంతా పార్టీ జెండాలు, సుస్వాగత తోరణాలు కట్టారు. పుంగనూరు ఏ.ఎం.సి ఛైర్మన్ గా సమీపతి యాదవ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏఎంసీ మార్కెట్ యార్డ్ ఆవరణంలో జరగనుంది.

## యువత మంచి ప్రవర్తనతో మెలగాలి

### - టీనేజ్ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండండి
### - ఇంగ్లీష్ భాష పై మంచి పట్టు సాధించాలి
### - తల్లిదండ్రుల ఆశయాలను మీరు నెరవేర్చాలి





**పూతలపట్టు, మేజర్ న్యూస్:** యువత మంచి ప్రవర్తనతో మెలగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు గురువారం పి కొత్తకోట లోని వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నందు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఫస్ట్ ఇయర్ బీటెక్ నూతన విద్యార్థులు ప్రవేశం సందర్భంగా కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఛైర్మన్ కే.చంద్రశేఖర్ నాయుడు, హెచ్ఓడియు శశికళ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా చేరి విద్యార్థులకు డిగ్రీ కళాశాల మీ భవిష్యత్తు పునాదుకు ఇది తొలి మెట్టు అని విద్యార్థులకు హితవు పలికారు. విద్యార్థులు తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండండి, సెల్‌ఫోన్లు విడనాడండి, క్రీడలపై ఆసక్తి కలిగిఉండాలి, కళాశాలలో లైబ్రరీలో. మంచివిజ్ఞానం సంపాదించుకోవాలి రోజుకు 15 నిమిషాలు ఆంగ్ల దినపత్రికను చదవాలి. నైపుణ్యంతో మంచి ఫలితాలు సాధించాలి అప్పుడే మీకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు రీల్ లైఫ్ గురించి ఆలోచించాలి. డిగ్రీ కళాశాలలో పోటీ తత్వంతో చదివి ఉన్నత శిఖరాల అధిరోహించాలి. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వివిధ ఉద్యోగాల భర్తీకి వివిధ పోటీ పరీక్షలు నిర్వహిస్తారు వాటిలో మీరు పోటీ బడి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత ఉద్యోగాలు పొందాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గ్రామీణ వాతావరణంలో ఉండి డిగ్రీ కళాశాలలకు మీరు ఈరోజు చేరడం జరిగిందని. జిల్లాలో సుమారు డిగ్రీ విద్యార్థులు ఇరవై వేల మంది ఉంటారని వారిలో కొందరు బంగారు భవిష్యత్తులో అందుకుంటు న్నారని తెలిపారు. మీ గురించి తల్లిదండ్రులు ఎలా కష్టపడుతున్నారు మీరు తెలుసుకోవాలని తెలిపారు. చెడు సావాసాలు దూరంగా ఉండండి. కళాశాలలో మంచి వాతావరణంలో మంచి ప్రవర్తనతో మెలిగినప్పుడే సమాజంలో మీకు ఉన్నత స్థానం లభిస్తుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఇంగ్లీష్ భాష పైన మంచి పట్టు సాధిస్తేవివిధ కంపెనీలు క్యాంపస్ సెలక్షన్ లో మీరు ధైర్యంగా ఎదుర్కొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ డి.చంద్రశేఖర్, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణ పరిధిలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డా.చావలి సునీల్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం 2005 పై ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు.రాష్ట్ర సమాచార హక్కు చట్టము కమిషనర్, విజయవాడ డా.చావలి సునీల్ ఆదేశాల మేరకు కుప్పం పురపాలక సంఘము సచివాలయ పౌర సమాచార అధికారులైన అడ్మిన్ సెక్రెటరీ వారి ఆధ్వర్యములో సమాచార హక్కు చట్టము గురించి గురువారం కుప్పం2,3,4 మరియు 5 సచివాలయముల నందు ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడమైనదని వారు తెలిపారు. సచివాలయముల యందు జరిగిన అవగాహన సదస్సులకు ఆ సచివాలయ ప్రజలు, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలందరూ సమాచార హక్కు చట్టము గురించి పూర్తిగా తెలుసుకుని సదరు చట్టమును ఉపయోగించుకోవలసినదిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, యూనిట్ ఇంచార్జ్ ముఖేష్ (అప్పు),ఆర్ఆర్ రవి, 22వ వార్డ్ కౌన్సిలర్ సురేష్, 20 వార్డు కౌన్సిలర్ సోమశేఖర్ స్థానిక వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశ్నే ప్రగతికి మూలం



**పలమనేరు, మేజర్ న్యూస్:** ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ లో మూఢనమ్మకాలు చేతబడి బాణామతి నిషేధించే చట్టం ప్రభుత్వం తేవాలని జన విజ్ఞాన వేదిక చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మిఠాయి యుగంధర్ బాబు కోరారు. "జాతీయ శాస్త్రీయ దృక్పథం దినోత్సవం"(20 ఆగస్టు) సందర్భంగా బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల,పలమనేరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....మహారాష్ట్రలో మూఢ విశ్వాసాల తొలగింపు కోసం కృషి చేస్తూ హత్య కాబడిన నరేంద్ర దబోల్కర్ ను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా ఆగస్టు 20 న నేషనల్ సైంటిఫిక్ టెంపర్ డే ను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులు అరుణ్ శివప్రసాద్ చే గణిత అష్టావధానం నిర్వహించబడింది.ఎనిమిది మంది పృచ్ఛకులు అడిగే క్లిష్టమైన గణిత ప్రశ్నలకు అవధాని అబ్బురపరిచే సమాధానాలతో అత్యంత విజ్ఞానదాయకంగా జరిగింది.ధార ధారణ కలిగిన అరుణ్ శివప్రసాద్ గణిత అష్టావధానం చాలా చక్కగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సేవారత్న శ్రీపురం సీతారామయ్య, అధ్యాపకులు కృష్ణవేణి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నగరి ప్రజలకు పోలీస్ వారి వినాయక చవితి సూచన

**నగరి, మేజర్ న్యూస్:** వినాయక చవితి-2025 వ సంవత్సరంలో నగరి అర్బన్, రూరల్ పరిదిలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాలలో వినాయకచవితి జరుపు కొనుటకు ముందస్తు అనుమతి తీసుకొన వలెను. ఎవరైతే వినాయక చవితి నిర్వహిస్తారో...వారు ఆన్ లైన్ ద్వారా తగు వివరాలు నమోదు చేసి అప్లై చేసుకోవలెను..వాటిని పరిశీలించిన పిదప అనుమతి ఇవ్వబడును. కావున నిర్వాహకులుపై సూచనను అనుసరించి పోలీస్ వారికి సహకరించ వలసింది గా కోరడమైనదని విక్రమ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.



## వర్మీ కంపోస్ట్ రికార్డులు తనిఖీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కోమరగుంట ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ లోని వర్మీ కంపోస్ట్ రికార్డులను వెదురు కుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం తనిఖీ చేశారు. పారిశుధ్యం నిర్వహణ, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ లాంటి కార్యక్రమాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని సక్రంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, సర్పంచ్ ద్రాక్షాయని, సిబ్బంది పాల్గొన్నారు.



## దివ్యాంగులను ఏడిపించెన్... కామిరెడ్డి



**- మండల వ్యాప్తంగా 261 మందికి అనర్హత అంటూ నోటీసులు**

**- మండలంలో గగ్గోలు పెడుతున్న దివ్యాంగులు**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం దివ్యాంగులను ఏడిపిస్తుందని ప్రజలపైనే కాదు దివ్యాంగుల పైన కూడ కూటమి ప్రభుత్వనికి కనికరం కరువైందని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్, వై.యస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కూటమి ప్రభుత్వం అనర్హత పేరుతో అడ్డగోలుగా దివ్యాంగులకు పింఛన్ ను తొలగించారాని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం మంచానికే పరిమితమైన వారికీ అనర్హత కారణమని వారికీ పింఛన్ రద్దు అని నోటీసులు ఇచ్చి నోటి కాడ కూడను లాగేస్తున్నారని మండిపడ్డారు.సరికొత్త నిబంధనలు తెరపైకి తీసుకొచ్చి పింఛన్లలో కోర్రిలు పెడుతుందన్నారు. దివ్యాంగులు అని కూడా చూడకుండా వారి పెన్షన్లు తీసేస్తే వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. మండలంలో ఏకంగా 261 మందికి అనర్హత పేరుతో నోటీసులు ఇచ్చి పింఛన్లు రద్దు చేసారన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రద్దు చేసిన పింఛన్లను తిరిగి మంజూరు చేయాలని వారు కోరారు.

## ఎన్ఈపితోనే దేశాభివృద్ధి : ఎబిఆర్ఎస్ఎం జాతీయ సెక్రెటరీ గుంట లక్ష్మణ్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విద్యా విధానంతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఎబిఆర్ఎస్ఎం జాతీయ సెక్రెటరీ గుంట లక్ష్మణ్ జీ పేర్కొన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ సంయుక్త ఆధ్వర్యంలో వికసిత భారత నిర్మాణంలో ఎన్.ఈ.పి. 2020 భూమిక అనే అంశంపై గురువారం చెలికాని అన్నారావు సభా భవనంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన విద్యా విధానం గొప్పతనం, వికసిత్ భారత నిర్మాణంలో ఎన్.ఇ.పి 2020 ప్రాముఖ్యత అనే అంశంపై వివరించారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా స్థాపన కొరకు ఎన్ ఈ పి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ కౌశలాలను సంపాదించడానికి ఈ నూతన విద్యా విధానం సాధనంగా ఉపయోగిస్తుందని తెలియజేశారు. సభాధ్యక్షులు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్సార్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎన్.ఈ.పి 2020 అనుసరించి పాఠ్యక్రమాలను నిర్మించి విద్యార్థులకు అధ్యాపనంతో పాటు వివిధ విషయాలలో కౌశలాలను కూడా నేర్పిస్తున్నామని తెలియజేశారు. ఏపీ ఎ.బి.ఆర్.ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి మాట్లాడుతూ ఎన్.ఈ.పి 2020 భారతదేశాన్ని విశ్వగురువుగా స్థాపిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్.యు ఎ.బి.ఆర్.ఎస్.ఎమ్ అధ్యక్షులు ప్రొ. కె.గణపతి భట్, ప్రొఫెసర్ సత్యనారాయణ ఆచార్య, సాహిత్య విభాగ అధ్యాపకురాలు డా.బుల్లిదాస్, విభిన్న విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీచరమ్మ ఇంట్లో అంగన్వాడీ కేంద్రం

**- నానా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు,గర్భిణీలు,బాలింతలు**

**- సొంత పనుల్లో బిజీ బిజీగా ఉంటున్న టీచరమ్మ**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వంటిల్లే వైద్యశాల అన్నట్టుగా ఈ టీచరమ్మ ఏకంగా తమ ఇంట్లోనే అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని చింతపూడి పంచాయతీ పరిధిలోని యాలకారి కండ్రిగ గ్రామంలో మినీ అంగన్వాడీ కేంద్రం ఉంది.ఈ అంగన్వాడీ కేంద్రానికి యాలకారి కండ్రిగ దళిత వాడ నుండి పిల్లలు పొలాల గట్లుపై నడుచుకుంటూ అంగన్వాడీ కేంద్రానికి చేరుకొని తిరిగి అదే మార్గంలో ఇంటికి వెళుతారు.ఈ అంగన్వాడీ కేంద్రం కూడ గతంలో ప్రభుత్వ పాఠశాల బడల్లోనే నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉండగా నాడు కూటమి ప్రభుత్వం పాఠశాలను విలీనం చేయడంతో అక్కడ ఉన్న పాఠశాల మూయాల్సిన పరిస్థితి వచ్చింది.దీంతో అంగన్వాడీ కేంద్రన్ని ప్రభుత్వ భవనాల్లో కాని, లేదా అద్దె ఇంటిలో కాని లేదా పిల్లలు ఎక్కువ ఉన్న దళిత వాడాలో ఎక్కడైన అద్దె భవనాల్లో ఏర్పాటు చేయాలి.కాని ఈ టీచరమ్మ మాత్రం ఏకంగా తమ సొంత ఇంటిలోనే ఏర్పాటు చేసేసింది.ఇంట్లో ఆ టీచరమ్మ బిజీ బిజీగా ఉంటూ తమ సొంత పనులు చూసుకుంటూ అంగన్వాడీ విధులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు, గర్భిణీలు బాలింతలు తమ ఇంటి దగ్గరికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. లివిచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం. ఈ విషయంపై నాయుడుపేట ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా మహేశ్వరీ ని నేటి దినపత్రిక సూర్య వివరణ కోరగా అంగన్వాడీ కేంద్రలు కార్యకర్తల ఇంట్లో పెట్టడానికి వీల్లేదు.తక్షణమే అంగన్వాడీ కేంద్రాన్ని మార్చేయడానికి చర్యలు చేపడుతామన్నారు.

## యాజమాన్యాలు కార్మికుల కడుపు కొట్టొద్దు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఐటిఈఎస్ రివ్యూ రిపోర్ట్ 2024ను అడ్డుపెట్టుకొని ప్రతి నెల ఇస్తున్న 50% ఇన్సెంటివ్ ను తగ్గించాలనే కుట్రను కార్మిక సంఘాలు సంఘటితంగా తిప్పి కొట్టాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. గురువారం తిరుపతి రైల్వే క్యారేజీ రిపేర్ షాప్ ప్రధాన గేటు వద్ద గురువారం కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ కార్మికుల ఇన్సెంటివ్ను (ప్రోత్సాహక చెల్లింపు) నిలిపి వేసేందుకు యాజమాన్యం చేస్తున్న కుట్రను నిరసిస్తూన్నమని. తెలుపుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్యారేజ్రి పేర్ షాప్ లో ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బాబు మాట్లాడుతూ రైల్వే క్యారేజ్ రిపేర్ షాప్ లో యాజమాన్యం కార్మికుల కడుపు కొట్టే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. రైల్వే ఎంప్లాయి సంగ్ చైర్మన్ మునయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని సంఘాలు సంఘటితంగా ఉద్యమిస్తేనే న్యాయం జరుగుతుందని కార్మికులకు పిలుపునిచ్చారు. జేఏసీ ఐక్యత ఇకపై బలపడేలా ఐక్యమత్యంతో పోరాడాలనికోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే కార్మిక సంఘాల జేఏసీ ముఖ్య నాయకులు సదాశివరెడ్డి, వెంకటరమణ ,సతీష్, ఉదయ్ రత్నం, గంగన్న ,శేషప్ప, పద్మనాభరెడ్డి ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తడ సొసైటీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన వేనాటి శ్రీకాంత్ రెడ్డి



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా వేనాటి శ్రీకాంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అధ్యక్షులు పదవులలో భాగంగా రైతు విభాగంలో రైతుల పాలిటి పెన్నిధిగా గుర్తించి తడ మండల సొసైటీ అధ్యక్షుడు గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నేలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలల సుబ్రహ్మణ్యం నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సొసైటీ సభ్యులుగా డీకే రవి సుధాకర్ సెల్వం కూడా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా తడ సొసైటీ ఉద్యోగులు అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డిని, సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలపై పోరాడుతానని, సొసైటీ ద్వారా రైతులకు అందవలసిన వ్యవసాయ రుణాలు ఎరువులు, విత్తనాలు ప్రభుత్వ రాయితీపై అందవలసిన కాలనీ సకాలంలో అందిస్తానని అన్నారు గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టివేసిందని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని సొసైటీ వ్యవస్థకు పూర్వవైభవం తెస్తానని అన్నారు.

ప్రతి పంచాయతీలో బిఆర్సి సెంటర్ ఏర్పాటు 21సీటీఆర్60

- ఇన్పుట్స్ తయారీపై క్షేత్రస్థాయి శిక్షణ

రామచంద్రపురం, మేజర్ న్యూస్:

నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్ మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ సంయుక్తంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా రాయలసీమ రీజియన్ (తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, నంద్యాల, కర్నూలు) జిల్లాల మొత్తం 297 మందికి గాను బిఆర్సి (బయో ఇన్పుట్స్ రిసోర్స్ సెంటర్) రెండవ బ్యాచ్ 40 మందికి శిక్షణ కార్యక్రమం తిరుపతి జిల్లా రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో 19 వ తేదీ నుంచి 22 వ తేదీ వరకు నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమం తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం ఆధ్వర్యంలో జరుగుతుంది. శిక్షణ కార్యక్రమంలో గురువారం మూడవ రోజులో భాగంగా రామచంద్రపురం మండలం వేమూరు గ్రామంలోని అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బిఆర్సి యాజమాన్యులు సందర్శించారు. ఉదయం ఏటీఎం మోడల్ లో విత్తనాలు, పలు రకాల నారు నాటడం చేశారు. సహజ సాగులో పట్టుపురుగు పెంపకాన్ని వివరించారు.ప్రకృతి వ్యవసాయ విధానాల్లో భాగంగా ముఖ్యంగా ఇన్పుట్స్ తయారీలో భాగంగా నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, దశపర్ని కషాయాలు మరియు పంచగవ్య తయారు చేయు విధానాలను ప్రత్యక్షంగా చేశారు. చెరుకులో వినూత్నంగా ప్రయోగంలో భాగంగా ఆకుకూరలు, కూరగాయలు విత్తనాలు నాటారు. పిఎండిఎస్ విత్తనాలను వెదజల్లారు. బిఆర్సి యాజమాన్లకు పూర్తిస్థాయిలో కషాయాలు తయారీ విధానాన్ని ప్రకృతి వ్యవసాయ రైతు అయ్యప్ప నాయుడు క్షుణ్ణంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు అడిషనల్ డి పి యం పట్టాభిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ మిషన్ ప్రకృతి వ్యవసాయం విస్తరణలో భాగంగా ప్రతి పంచాయతీలోనూ ఇంపుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్య ఉద్దేశంతో బి ఆర్ సి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని , బి ఆర్ సి యాజమాన్యులు ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తారని ప్రతి ఒక్క రైతుకి ప్రకృతి వ్యవసాయ విధానాలు కషాయాలు గ్రూప్ ప్రమోటర్స్ గ్రామపంచాయతీ సాయినించే వృధి చెందే విధంగా వివరించాలని

## శిరస్త్రాణం అవగాహన ర్యాలీ

**నగరి, మేజర్ న్యూస్:** నగరి డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ ఆధ్వర్యం లో నగరి పట్టణం లో నగరి ఇన్స్పెక్టర్ యన్. విక్రమ్, యస్. ఐ విజయ్ నాయక్, సిబ్బందితో పాటు నగరి పట్టణం లో శిరస్సు కవచం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. నగరి ఓం శక్తి గుడి నుండి టవర్ క్లాక్ సెంటర్ మీదుగా ఏకాంబరకుప్పం వరకు ర్యాలీ నిర్వహించి, నగరి టవర్ క్లాక్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించి డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ శిరస్సు కవచం యొక్క ఆవశ్యకత ను వాహనదారులకు ప్రజలకు తెలియజేయడమైనది.



## హెల్మెట్ ధరించండి - విలువైన జీవితాన్ని కాపాడుకోండి



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యము కల్పించేందుకు కార్వేటి నగరం పోలీసు శాఖ, ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్వేటి నగరము తో కలిసి హెల్మెట్ ధరించే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్ప మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రతి సంవత్సరము వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. కనుక యువత హెల్మెట్ ను ఫ్యాషన్ గా కాకుండా భద్రతగా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా సీఐ హనుమంతప్ప ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిస్తామని, మరియు అందరికీ అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, అధ్యాపకులు సుబ్బారావు, రఘురాం లత, జోగి ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎస్సై, ఏఎస్ఐ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యానాది కాలనీలో ఉచిత వైద్య శిబిరం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని కోగిలేరు యానాది కాలనీలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు డిప్యూటీ ఎంపీడీవో శారదాదేవి తెలిపారు. గురువారం స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, ఈసీజీ, మహిళలు చిన్న పిల్లలకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలపేట ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ మాధవి, ఎం పి హెచ్ ఎస్ రాధాకృష్ణ, ఎమ్మెల్యే హెచ్ పి మాధవి, కావ్య, ల్యాబ్ టెక్నీషియన్ కుసుమకుమారి, ఎంపీహెచ్ఏ నాగార్జున, వెంకటరమణ, సుజాత, ఆశా వర్కర్లు లలిత, అమృత 104 డిఈఓ ప్రవీణ్ కుమార్, పెద్దపంజాణి తహసీల్దార్ హనుమంతు, సచివాలయ ఉద్యోగస్తులు, నాయకులు మురహరి రెడ్డి, చెంగారెడ్డి, మాజీ సర్పంచి శివయ్య పాల్గొన్నారు.



### ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఓపన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశాల గడువును పొడిగిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించినట్లు తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## డీఎస్సీ ఫేక్ వార్తలు నమ్మెద్దు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డీఎస్సీ అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారంటూ మెరిట్ లిస్ట్ విడుదలైనట్లు సమాజిక మాధ్యమాలలో వస్తున్న వార్తల్లో నిజముం లేదని, వాటిని అభ్యర్థులు నమ్మవద్దని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి మెరిట్ లిస్ట్ విడుదల కాలేదని స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్ వార్తలతో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వినాయక విగ్రహాలు పెట్టే నిర్వాహకులకు సూచనలు

**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** తవణంపల్లి పరిధిలో వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల ముందస్తు అనుమతి తీసుకోవాలని ఎస్ఐ చిరంజీవి గురువారం విలేకర్ల సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవ.నెట్ సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి కర్మ క్రియలలో దేవస్థానం మాజీ ఛైర్మన్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు తాటిపర్తి చెంచురెడ్డి కర్మ క్రియలు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యున్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వయ్యాల కృష్ణారెడ్డి, శ్రీవారి సురేష్, సాధన మున్నా రాయల్, శ్రీనివాసులు, మొగరాల గణేష్,ఆవుల శ్రీనివాసులు, పసల కృష్ణయ్య, తదితరులు సంతాపం తెలియజేశారు.



## కాలుష్య నియంత్రణపై వెనకడుగు ఎందుకు - లోక్ సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న?



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రాలలో సల్ఫర్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించేందుకు ఉద్దేశించబడిన ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్ల ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవడంపై తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి ఈరోజు లోకసభలో ప్రశ్నించారు. ఈ నిర్ణయం ప్రజారోగ్యం, పర్యావరణంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ స్పందించారు. 2015లో పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సల్ఫర్ డయాక్సైడ్ ఉద్గార ప్రమాణాలను నిర్ణయించిందని, 2021లో వీటిని ప్రాంతాల వారీగా మూడు వర్గాలుగా విభజించినట్లు తెలిపారు. వివిధ సంస్థల సిఫారసులు, శాస్త్రీయ అధ్యయనాలు, సాంకేతికత కొరత, వినియోగదారులపై పడే ఆర్థిక భారం, కోవిడ్ ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం 2025 జూలై 11న కొత్త నోటిఫికేషన్ జారీ చేసిందని మంత్రి వివరించారు. డిసెంబరు 2030 లోపు మూతపడే విద్యుత్ కేంద్రాలకు "ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్లు" అవసరం ఉండదని, అయితే ప్లాంటు మూసివేయబోతున్నట్లు ముందుగానే అంగీకారం తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. రాజధాని ప్రాంతాలు, పెద్ద నగరాల్లోని కేటగిరీ-ఏ ప్లాంట్లు 2027 డిసెంబరు నాటికి తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. కేటగిరీ-బి ప్లాంట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ సిఫారసుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. కేటగిరీ%-%సి ప్లాంట్లకు ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ నిబంధనలు వర్తించవని, అయితే 2029 డిసెంబరు నాటికి తప్పనిసరిగా కాలుష్య వాయువులు ఎక్కువ ఎత్తులో వదిలేలా ఏర్పాటు చేసే పొడవైన చిమ్నీ ఎత్తు ప్రమాణాలు పాటించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నిర్ణయం పర్యావరణ సున్నితమైన ప్రాంతాల్లో గాలి కాలుష్యాన్ని నియంత్రించడానికి, అలాగే నీరు, లైమ్‌స్టోన్ వినియోగం, అదనపు విద్యుత్ భారం, కార్బన్ ఉద్గారాలు పెరగకుండా వనరులను సంరక్షించడానికి తీసుకున్నదని మంత్రి స్పష్టం చేశారు. అన్ని ప్లాంట్లు తమ పరిస్థితులకు అనుగుణంగా వ్యయ-ప్రయోజన విశ్లేషణ ఆధారంగా టెక్నాలజీని ఎంచుకోవచ్చని తెలిపారు. తీరప్రాంత, అంతర్రాష్ట్ర ప్రాంతాల మధ్య వేరే విధానం లేదని తెలిపారు. నిర్ణయించిన గడువులు పాటించని థర్మల్ విద్యుత్ కేంద్రాలపై పర్యావరణ పరిహారం విధించబడుతుందని కూడా మంత్రి హెచ్చరించారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ: "ప్రజల ఆరోగ్యం కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. వాయు కాలుష్యం వలన శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు విపరీతంగా పెరుగుతున్నాయి. కాబట్టి థర్మల్ విద్యుత్ కేంద్రాలపై కఠిన నియంత్రణలు తప్పనిసరని ఎంపీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి అవసరం ఎంత ముఖ్యమో, శుభ్రమైన గాలి ప్రజలకు అందించడం అంతకంటే ముఖ్యమైన అంశమని అభివృద్ధి, పర్యావరణం రెండూ ముఖ్యమని తెలిపారు.

## శ్రీరామలో ఘనంగా ఓరియెంటేషన్ డే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కరకం బాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ కోర్సులలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ఓరియెంటేషన్ డేను ఘనంగా గురువారం నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ఉన్నాయని, విద్యార్థుల లక్ష్య సాధనకు కళాశాల అధ్యాపక బృందం ప్రతి నిత్యం అందుబాటులో ఉంటుందన్నారు. ఆధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకుని ఉన్నత లక్ష్యం వైపు పయనించాలని సూచించారు. మన కళాశాలలో విద్యనభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు దేశ, విదేశాలలో ఉన్నత స్థాయిలో రాణించడం కళాశాలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఐబిటీ ప్రొఫెసర్ వాసుదేవరావు, డైరెక్టర్ మన్నెం అరవిందుమార్రెడ్డి, సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు



## విదార్థులకు అవగాహన సదస్సు



**చిత్తూరుక్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు శక్తి టీం నోడల్ అధికారి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, ఇంచార్జ్ అడ్మిన్ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో గురువారం ఎంపీపీ ప్రభుత్వ పాఠశాల నందు మహిళా స్టేషన్ ఎస్.ఐ. కరీముల్లా నిస్సా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. మాట్లాడుతూ మీరంతా భవిష్యత్తు పౌరులు. అందుకే చిన్న వయసులోనే మీకు మంచి, చెడు తెలిసేలా అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం. గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గుర్తించగలగాలి. ఎవరైనా అనవసరంగా తాకితే, మీకు అసౌకర్యంగా అనిపిస్తే వెంటనే న అని చెప్పి, నమ్మకమైన గురువుకి లేదా తల్లి తండ్రులకు లేదా పోలీసులకు చెప్పాలి. బాల్యవివాహం ఒక పెద్ద సమస్య. బాలికలు 18 సంవత్సరాలు పూర్తిచేయక ముందే పెళ్లి జరపడం చట్ట విరుద్ధం. చిన్న వయసులో పెళ్లి చేస్తే చదువు ఆగిపోవడం, ఆరోగ్య సమస్యలు రావడం, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. మీరు చదువులో ముందుకు వెళ్లి, జీవితాన్ని సక్రమంగా తీర్చిదిద్దుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో 112 (ఎమర్జెన్సీ నంబర్), 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), వంటి హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తుంచుకోవాలి. ఇవి మీకు వెంటనే సహాయం అందిస్తాయి. బాలికల కోసం ప్రభుత్వం అందించిన శక్తి యాప్ చాలా ఉపయోగకరమైనది. ఎటువంటి ప్రమాదం ఎదురైనా ఆ యాప్‌లో సులభంగా పోలీసులకు సమాచారం ఇవ్వగలరు. ఈ కార్యక్రమంలో కాలేజి సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎన్సిసిని మరింత విస్తరిస్తాం : ఎన్సీసీ డీడీజే నర్సింగ్ సైలానీ

**ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే ఎన్సీసీని ఏపీలో మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ నర్సింగ్ సైలానీ తెలిపారు. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం తిరుపతిలోని ఎన్సీసీ గ్రూప్ ను గురువారం తొలిసారి సందర్శించి ఎన్సిసి క్యారెట్ తో మాట్లాడారు. అనంతరం ఎన్సీసీ నగరలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి లక్ష్యంగా ఎన్సీసీలో శిక్షణ ఇస్తున్నామని, తిరుపతి ఎన్సీసీ గ్రూప్ ఆధ్వర్యంలో క్యాడెట్లకు నాణ్యమైన శిక్షణ ఇస్తున్నారని, వారిని సాంఘిక సంక్షేమ కార్యక్రమాలవైపు నడిపిస్తూ ఉత్తమ పౌరులుగా సమాజానికి అందిస్తుండటం అభినందనీయమన్నారు. గణతంత్ర దినోత్సవాలలో తిరుపతి గ్రూప్ నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు కఠోర శిక్షణతో పాటు పోటీ తత్వాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేయడం శుభపరిణామమన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా విడిపోయిన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఎన్సీసీ కమాండ్ కంట్రోల్ ప్రధాన కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో ఎన్సీసీ సేవలు మరింత పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అవసరమన్నారు. ప్రభుత్వం సహకరించి ఎన్సీసీ శిక్షణకు మౌలిక వసతులు కల్పిస్తే దేశానికి ఉత్తమ పౌరులను అందించేందుకు ఎన్సీసీ అధికారులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను ఎన్సీసీ వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉన్నత చదువులలోనూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలలోనూ ఎన్సీసీ ధృవపత్రాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి గ్రూప్ గ్రూప్ కమాండర్ కల్నల్ సతేందర్ దహియా పాల్గొన్నారు.



## మిడ్ డే మీల్స్ ఆకస్మిక తనిఖీ



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని కస్తూరిబా బాలికల నగరపాలకోన్నత పాఠశాలలో ఎంఈవో-2 మోహన్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మిడ్ డే మీల్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం హెచ్ఎం రమాదేవిని అడిగి పాఠశాల పనితీరుపై ఆరా తీశారు. అసెస్మెంట్ పుస్తకాలు, విద్యార్థుల హెల్త్ కార్డులు, టీచర్స్ హ్యాండ్ బుక్, ఉపాధ్యాయుల అటెండెన్స్ పరిశీలించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు ఆయన సూచించారు.

# నిరుద్యోగుల ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



- ఎంఎల్ ఏ డాక్టర్ పాశిం
- సద్వినియోగం చేసుకోవాలిః కలెక్టర్

**గూడూరు, మేజర్‌న్యూస్** రాష్ట్రంలో నిరుద్యో గులకు ఉపాధి కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మద్యాహ్నం ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు డి ఆర్ డబ్ల్యు డిగ్రీ కళాశాలాద్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ పాశం సునీల్ కుమార్, కలెక్టర్ వింకటే శ్వర్ సబ్ కలెక్టర్ రాంఘవేంద్ర మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని అందులో భాగంగా ప్రతి మూడు నెలలకోసారి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన కోసం నైపుణ్యాభివృద్ది సంస్థ ఏర్పాటు చేసి ఉద్యోగ కల్పన చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ, ప్రైవేటు పరంగా 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తెలిపారని అందులో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల కల్పనలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ప్రతి మూడు నెలల కోసారి జాబ్ మేళాను నిర్వహించి వివిధ కంపెనీలలో ఉద్యోగాలను కల్పించడం జరుగుతోందని అన్నారు. గతంలో కూడా మన నియోజకవర్గంలో జాబ్ మేళాను నిర్వహించి సుమారు 400 మందికి ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ రోజు జరుగు తున్న జాబ్ మేళా నందు 18 కంపెనీలు పాల్గొన్నా యని దీని ద్వారా 600 మందికి ఉపాధి కలగను న్నదని తెలిపారు. ఈ జాబ్ మేళా నందు 5 వ తరగతి నుండి ఎం.బి.ఎ వరకు చదువుకున్న వారికి వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు అవకాశం కల్పించ డం జరిగిందని, ఇందులో ఎంపిక అయిన వారికి 13 వేల నుండి 20 వేల వరకు జీతం ఇవ్వడం జరుగు తుందని అన్నారు. ఎస్.సి, ఎస్.టి యువతీ యువకు లకు కూడా ప్రత్యేకంగా జాబ్ మేళాను నిర్వహిస్తే ఉపయోగకరంగా ఉంటుందని అందుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ మాట్లా డుతూ తిరుపతి జిల్లాలో సుమారుగా 16 వేల ఉద్యో గ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇతర జిల్లాల కంటే తిరుపతి జిల్లాలో ప్రఖ్యాతి చెం దిన పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని ప్రతి యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. నెల్లూరు ,తిరుపతి ,చెన్నై ఈ సమీప ప్రాంతాలలోని ఎక్కువ పరిశ్రమలు నెలకొని ఉన్నాయని, గూడూరుకి దగ్గరగానే కృష్ణపట్నం పోర్టుకి అనుసంధానంగా 11 వేల ఎకరాల గుర్తించామని తెలిపారు. అక్కడ 1500 కోట్లతో పరిశ్రమలకు సంబంధించిన ప్రధానమంత్రి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, అక్కడ కూడా పరిశ్రమలు నెలకొనే అవకాశం ఉందని దాని ద్వారా ఉద్యోగ అవకాశాలు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. క్రిస్సిటీ ద్వారా కూడా ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా డిఎస్‌డిఓ ఆర్ లోకనాథం తదితరులు మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డబ్ల్యు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మరియు సెక్రటరీ డాక్టర్ కె మెహర్ మణి విద్యాసాగర్ ట్రెజరర్ ,డిఆర్‌డబ్ల్యు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు ఎంపీడీవో మధుసూదన్ రావు, డిఎస్‌పి గీతా కుమారి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు బిల్లు చెంచురామయ్య, దాసరి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లురాజు, చంద్రమౌళి, ఏపీ ఎస్ ఎస్ డి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వాకాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**వాకాడు, మేజర్‌న్యూస్** ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ వాకాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వాకాడు లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని కొత్త ఎక్రే రే యూనిట్ ను ప్రారంభోత్సవం చేసిన అనంతరం మాట్లాడుతూ ఆస్పత్రికి చికిత్స కోసం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని తెలిపారు. వివిధ విభాగా లను పరిశీలించి, రోగుల తో మాట్లాడి, అక్కడి సౌకర్యాలు, వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు.

స్వయంగా రోగులతో ఆరోగ్య సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ డా. రోహిత్ వైద్య సిబ్బంది, వాకాడు మండల అధ్యక్షుడు దువ్వూరు మధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి సన్నిధిలో సినీనటుడు నాగ చైతన్య దంపతులు



**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గురువారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమ యం అనంతరం సినీన టుడు అక్కినేని నాగ చైతన్య దంపతులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్సు నుండి ఆలయం మహా ద్వారం వద్దకు చేరుకున్న వీరికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల అక్కినేని నాగ చైతన్య దంపతులను చూసేందుకు వారితో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## వైభవంగా శ్రీ సాయిబాబా పుష్కర కుంబాభిషేకం మహొత్సవం



**కేవిబిపురం మేజర్ న్యూస్:** అత్యంత వైభవంగా బ్రాహ్మణోత్ములు అయినా రుత్వికులచే ఉత్సవాల మొదలైన మూడవరోజు గురువారం కలత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా పుష్కర కుంబాభిషేకం షిరిడి బాబా భక్తి జన సందో హంలో జరిగింది. గురువారం ఉదయం ఐదు గంటల నుంచి యాగసా యాగ మందిరం నుంచి నవగ్రహ పూజ తదితర హెూమాలతో పూజారి కార్యక్రమాలు జరిగాయి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది సాయంత్రం ఆలయంలో భజన బృందం చే నాటికి రంగం జరిగింది అత్యంత వైభవంగా సాయిబాబా మందిరంలో మహిళలందరికీ పసుపు కుంకుమలు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు ద్విగులు ఉదయం కుంభాభిషే కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు భక్త బృందం పాల్గొని విజయవంతం చేయడం జరిగింది భక్త బృందం తరపున మధు రెడ్డి మాజీ సర్పంచ్ రజిత గోవర్ధన్ తదిత రులు పాల్గొని బాబా గోపురాలు పైన సాయి సహకారాలు అందించారు . ఆహ్వానితులుగ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కూరపాటి శంకర్ రెడ్డి , రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ నాయుడు,? డాక్టర్ పద్మనాభ రాజు, రామానుజుల నాయుడు గోపినాథరెడ్డి మునస్వామి యాదవ్ పలువురు మండల టిడిపి కార్యకర్తలు సంఖ్యలో పాల్గొని భారీ రథంపై పూలమాలలతో మరియు బల్బులు అలంకరించి సాయిబాబా చిత్రపటాన్ని రథంపై గ్రామ పురవీధులలో అత్యంత వైభవంగా మేళతాళాలతో భారీ బాణాసంచా పేలుస్తూ ప్రతి ఇంటి యందు కర్పూర టెంకాయ హారతులు ఇచ్చి పూజలు చేశారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
| --- | --- |

# పూతలపట్టులో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

రూ.60 లక్షల వ్యయంతో
అన్న క్యాంటీన్ భవన నిర్మాణం
పేదల కడుపు నింపాలన్నదే
సీఎం చంద్రబాబు లక్ష్యం
పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** పూతలపట్టులో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ శ్రీకారం చుట్టారు. గురువారం ఉదయం పూతలపట్టు మండల కేంద్రంలోని పోలీసు స్టేషను సమీపంలో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించబోయే నూతన అన్న క్యాంటీన్ భవనానికి పూతలపట్టు నియోజకవర్గం నాయకులతో కలిసి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ.. పేదవాడి ఆకలి తీర్చడం, నిరుపేదలకు అతి తక్కువ ధరకే శు భ్రమైన ఆహారం అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్న క్యాంటీన్లను స్థాపించడం జరిగిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు, తవణంపల్లి మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, బంగారుపాలెం మండల అధ్యక్షులు ఎన్.పి. ధరణి నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరిధర్ బాబు మరియు పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
| --- | --- |

# కుల వృత్తులకు ఉచిత విద్యుత్ వెలుగులు

**- తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల వృత్తులను ప్రోత్సహించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని, కుల వృత్తులను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో సంప్రదాయ కుల వృత్తులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ వెలుగులు నింపుతోందని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం.ఉమేష్ రావు కొనియాడారు. గత ఎన్నికలు ప్రచారంలో ప్రకటించిన విధంగానే నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులు నిర్వహించుకునే సెలూన్లకు 200 యూనిట్ల విద్యుత్‌ను,



నేతన్నలకు చెందిన చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించే విధంగా ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. పైన పేర్కొన్న ఉచిత విద్యుత్ రాయితీ సౌకర్యాలను అర్హులైన వారందరూ పొందేలా చూడమని శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచించిన మేరకు గురువారం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు శ్రీకాళహస్తి పట్టణంలోని విద్యుత్ శాఖ అధికారులను కలిసి ఉచిత విద్యుత్ పథకం యొక్క వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళపాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,బిజెపి ఓబీసీ మోర్చా నాయకుడు నాగశేషు,బిసి విభాగం నాయకులు గంగనపల్లి రమేష్,డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ..!

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి లోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లో డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ ఇస్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ కే. శకుంతల సాయితెలిపారు. ఇందులో భాగంగా గురువారం 11 గం"లకు బ్యాంకుఖాతాదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవింగ్ ఖాతాలకు 4.శాతం వడ్డీ 7 రోజుల నుండి14 రోజులకు (లక్షకు పైబడి) 4.75 శాతం, 15 రోజులు నుండి 45 రోజులకు5. శాతం, 46 రోజుల నుండి 90 రోజులకు 5.25 శాతం, 91 రోజుల నుండి 179 రోజుల వరకు 5.75 శాతం, 180 రోజుల నుండి 1 సం"వరకు 6.50 శాతం, 1 సం"నుండి 2 సం"వరకు 7.60 శాతం, ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు కల్పిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతి డిపాజిట్ ఖాతాకు డిఐసి జిసి



ఇన్సూరెన్స్ రక్షణ కలదు.60 సం"పైబడిన పౌరులకు సీనియర్ సిటిజన్స్ పథకం కింద 1సం" కాల పరిమితి మరియు అంతకుమించి పొదుపు చేసే డిపాజిట్ల పై 0.50 శాతం అధిక వడ్డీ లభించును. అన్ని రకాల డిపాజిట్లకు నామినేషన్ సౌకర్యం కలదు అని అన్నారు. అలాగే సహకార బ్యాంక్ అందిస్తున్న నూతన రుణ పథకాలు :1.హౌస్ మోర్టగేజ్ గేజ్ రుణాలు,2హౌస్ కన్స్ట్రక్షన్ రుణాలు ,3.సైట్ మోర్ట గేజ్ రుణాలు,4.రూరల్ మోర్ట్ గేజ్ రుణాలు,5.ట్రేడర్స్ రుణాలు,6.స్వయం సహాయక గ్రూప్స్ రుణాలు ,7.గోల్డ్ రుణాలు,8.రైతుబంధు పథకం,9.పీఎంసూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన,10.ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఇన్సూరెన్స్, 11.అటల్ పింఛన్ యోజనతదితర పథకాలకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకులోపొదుపు చేయండి అత్యధిక వడ్డీని పొందండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గిరి ప్రసాద్ రెడ్డి ,స్టాఫ్ అసిస్టెంట్ సాయి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# గూడలి సంఘమేశ్వర స్వామి ఆలయంలో హుండి చోరీ

**చోరీ పై పోలీస్‌లకు సమాచారం ఇవ్వని ఆలయ పూజారి, ఈఓ**



**కోట,మేజర్ న్యూస్** కోట మండలం గూడలిలోని కామాక్షి దేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో మే 3వ తేదీ హుండీ చోరీ అయ్యింది. ఈ సంఘటన జరిగి 4 నెలలు కావస్తున్నా , ఎండోమెంట్ డిపార్ట్మెంట్ కు సమాచారం ఉన్నా, ఎటువంటి చర్యలు చేపట్టక పోవడం పై పలు అనుమానాలకు తావుతీస్తోంది. మే 3 వ తేదీ దాదాపు 11 గంటలకు సమయంలో హుండీ చోరీ ఐనట్లు పూజారి గుర్తించి, ఈఓ శశాంక్ కు సమాచారం ఇచ్చానని( పూజారిని వివరణ కోరగా మీడియా కు ఇచ్చిన సమాచారం... పేర్కొన్నారు. ఈవో తన అసిస్టెంట్ ద్వారా కొత్త తాళలు పంపి గుట్టు చప్పుడు కాకుండా మారు తాళలు వేయించారు. ఈ విషయం కొన్ని రోజులు వరకు బయట పొక్కనీయకుండా ఈఓ, పూజారి జాగ్రత్త పడ్డారు.ఐతే ఆది నుంచి ఈ సంఘటన తెలిసిన వాచ్మెన్ సుబ్బయ్య చోరీ విషయం జీర్ణించుకోలేక ఊరి పెద్దలకు సమాచారం ఇచ్చారు. సమాచారం ఊరంత దావానంలా వ్యాపించడంతో గ్రామస్తులు గళం విప్పారు. ఈ సంఘటన భహిర్గతం అయ్యి తమ ఉద్యోగాలు పోతాయో అని అమ్మ వారికి విగ్రహ పునః ప్రతిష్ట, కుంభాభి షేకం జరిపించారు( అమ్మ వారి విగ్రహాన్ని గుప్త నిధులు కోసం కదిలించారన్న ఆరోపణలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయా..?). కుంభాభిషేక అనంతరం 14,16, తేదీలలో ఊరి అవతల కొందరు ఊరి పెద్దలు రహస్యం గా ఈ చోరీ సంఘటనకు ఫుల్ స్టాప్ పెట్టె ప్రయత్నం చేశారు. ఐతే వారి లో ఒకరు వారి ప్రయత్నం కు అడ్డుతగిలారు.ఊరి పెద్దలు ఆయన్ను నివారించి నోటికి తాళం వేశారు.లక్షలు చోరీ జరిగినా,పై అధికారులకు సమాచారం ఉన్నా అధికారులు చోరీని తొక్కిపెట్టి మాఫీ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆలయ సిబ్బందిని , పూజారిని, వాచ్మెన్ ను విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. ఈ సంఘటనలో పూజారి తీరు అనుమానస్పదంగా ఉంది.ఆలయ ఆస్తులకు భద్రత లేక,భవిష్యత్ లో భారీ చోరీ జరిగినా భక్తుల మనోభావాలు మంట కలిపేలా ఈ సంఘటన ఉంది.హుండీ చోరీ ని గోప్యం గా దాచిన ఈవో, పూజారి వ్యవహారంతో పలు అనుమానాలకు తావు తీస్తోంది.హుండీ కి తాలాలు ఎవరు వేశారు. పాత, కొత్త హుండీ తాలాలు ఎక్కడ ఉన్నాయి అన్న దాని మీద అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. లక్షలు చోరీ ఐనా లైట్ గా తీసుకొని ఆగష్టు 14, 16 తేదీలలో గ్రామస్తులు లేకుండానే సర్దుబాటు చేసే యత్నంలో పూజారిని,ఈవో ను కాపాడే ప్రయత్నాలు చేయండం పై గ్రామస్తులు మండి పడుతున్నారు.ఈ చోరీ వెనుక కుట్ర కోణం ఉందని, విచారణ చేపట్టకపోతేమరో చోరికి" చోర్"కు తాళాలు ఇచ్చినట్లు అవుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అమ్మ వారి విగ్రహం కదలిక వెనుక అదృశ్య హస్తం?... గుప్తనిధులకేనా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామస్తులు లేకుండానే మధ్యస్థం ఏమిటని, ప్రశ్నించే పెద్దలను నోరు నొక్కడం ఏమిటని గుసగుసలు వినిపిస్తున్నాయా. ఇదే విషయమై వివరణ కొరకు ఈఓ శశాంక్ ఫోన్ చేయగా స్పందించడం లేదు. అసిస్టెంట్ కమిషనర్ కు ఫోన్ చేయగా గ్రామస్తులు గొడవలు పెట్టుకుని మమ్మల్ని వీధిపాలు చేస్తున్నారు అని, ఇది గ్రామస్తులు చేస్తున్న వివాదం మాత్రమే అని, గ్రామస్తులు కొట్లాడుకొని తమపై(డిపార్ట్మెంట్) నెపాన్ని నెట్టుతున్నారని ఈవో రిపోర్టు ఇచ్చారని పేర్కొన్నారు. మీడియా కు వివరణ ఇచ్చే క్రమంలో ఊరిలో సమస్య ఉంటే సర్దుబాటు చేయండి అని మీడియా కు సలహా ఇచ్చారు. డిపార్ట్మెంటును ఎక్స్పోజ్ చేస్తే వచ్చే ప్రయోజనం ఏమీ లేదన్నారు.

# మేగనూరులో పారిశుద్ధ్య పనులు పరిశీలన



**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు మండల పరిధిలోని మేగనూరు గ్రామ పంచాయతీలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి మోహన్‌రావు పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గురువారం ఉదయం మేగనూరు గ్రామంలో ఇంటి ఇంటికి పారిశుధ్య మరియు చెత్త సేకరణ కు సంబంధించి జరుగుతున్న కార్యక్రమంను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించి పర్యావరణ హితంగా వాతావరణం మార్పుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ డెవలప్మెంట్ అధికారి వాణి రెడ్డి , ఎంపిడివో మధుసూదన్ రావు ఎంపీటీసీ సభ్యులు రమేష్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అమరేంద్ర మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కార్మికుల సమస్యలపై ఎన్ఎంయు ఆందోళన




**గూడూరు, మేజర్‌న్యూస్** ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట ఏపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. గురువారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు రీజనల్ వైస్ ప్రెసిడెంట్ వెంకయ్య మాట్లాడుతూ కార్మికులను చిన్న పొరపాటుకి ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. 1/2019 సర్క్యులర్ను వెంటనే అమలు చేయాలని, డిపో మేనేజర్ మొండి వైఖరిని మానుకోవాలని, అలాకాని పక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ ప్రవీణ్, సెక్రటరీ శ్రీనివాసులు, ట్రెజరర్ గౌస్, గ్యారేజీ సెక్రటరీ ప్రవీణ్, కమలాకర్, కరీముల్లా, వెంకటేశ్వర్లు, సందాని, బాబు, రమేష్, సుధాకర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మాతమ్మ తిరునాళ్లకు దేవస్థానం మాజీ చైర్మన్‌కు ఆహ్వానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం గుంట క్రిందపల్లి గ్రామం శ్రీ శ్రీ శ్రీ రేణుకా పరమేశ్వరి మాతమ్మ నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మరియు మహా కుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రికను వయ్యాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అందజేశారు. ఈ ఆహ్వాన పత్రికను అందజేసిన వారిలో శ్రీనివాసులు, పసల కృష్ణయ్య, మొగరాల గణేష్, అవులపతి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొడవలూరు దామోదర్ రెడ్డిని పరామర్శించిన నేదురుమల్లి

**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామపంచాయతీకి చెందిన సీనియర్ వైయస్సార్సీపి నాయకులు, వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడవలూరు భక్తవత్సల రెడ్డి మేనమామ, మాజీ విఆర్ఓ పొంగూరు కృష్ణమోహన్ రెడ్డి ఉత్తరక్రియలు వారి స్వగ్రామం బాలిరెడ్డిపాలెం లో ఏర్పాటు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పొంగూరు కృష్ణమోహన్ రెడ్డి ఇంటికివెళ్లి వారి ఉత్తరక్రియలలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. అనంతరం భక్తవత్సల రెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. వారి వెంట వాకాడు, కోట మండల నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.





## ఘనంగా వైసీపీ నేత జన్మదిన వేడుకలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సాగి జితేంద్ర జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పొలంరెడ్డి శేఖర్ రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి పూలబొకే ఇచ్చి హృదయ పూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వరిని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అట్ల గోపాల్, అట్ల కృష్ణయ్య, కన్నలి బాలాజీ ఉన్నారు.

## ప్రభుత్వ ఐటీఐ శాంతిపురం నందు 3వ దఫా ప్రవేశాలు

**శాంతిపురం మేజర్ న్యూస్** ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) శాంతిపురం నందు 3వ దఫా ప్రవేశాల కొరకు ఆసక్తి గల అభ్యర్థులు ఐటీఐ.ఎపి.జివోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 26వ తేదీ లోపు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీ ఐ. శేషారెడ్డి తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు 27-08-2025 సాయంత్రం 5:00 గంటల లోపు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు ప్రభుత్వ ఐటీఐ శాంతిపురం కార్యాలయంలో హాజరై ధృవీకరణ చేయించుకోవలసి ఉంటుంది అన్నారు. తదుపరి 29-08-2025 ఉదయం 9:00 గంటలకు ప్రభుత్వ ఐటీఐ శాంతిపురం లో కౌన్సిలింగ్ నిర్వహించబడును. అభ్యర్థులు తప్పనిసరిగా హాజరుకావలసిందిగా ప్రిన్సిపాల్ ప్రకటనలో తెలిపారు.

## హెచ్ఐవి పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

### హెచ్ఐవి ఎయిడ్స్ నోడల్ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** విద్యార్థులకు హెచ్ఐవి పై అవగాహన కల్పించాలని జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నోడల్ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ అన్నారు. గురువారం నగరం లోని పిసిఆర్ ప్రభుత్వం జూనియర్ కళాశాల నందు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం లో స్టూడెంట్స్ కి రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడమైనది, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్ఐవి ఎయిడ్స్ నోడల్ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ విచ్చేశారు. ఇందులో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ భాష, హెచ్ ఐ వి విభాగం నందు విధులు నిర్వహించే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయండి



**నగరి మేజర్ న్యూస్** నగరిలో ఈనెల 23 వ తారీఖున ఒంగోలులో జరుగు ర్యాలీ మరియు బహిరంగ సభ జయప్రదం చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. జిల్లాలో ఉన్న పేదలు ఉద్యోగ కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలి.. సిపి పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పట్టణ కార్యదర్శి వేలన్ పార్టీ శ్రేణులకు పిలుపు ఆగస్టు 23, 24, 25 తేదీలలో ఒంగోలు పట్టణంలో జరుగుతున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఈరోజు సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన ఆ పార్టీ గోడపత్రికలను అంబేద్కర్ స్టాచ్ దగ్గర విడుదల చేయడం జరిగింది. ఈనెల 9 10 వ తారీకులో నగిరి లో జరిగిన జిల్లా మహాసభలకు నగిరి ప్రజానీకాణం ఉద్యోగ కార్మిక వ్యాపారస్తులు ఇచ్చిన సహకారాన్ని సిపిఐ పార్టీ గుర్తించుకుంటున్నాను అందరికీ ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలులో జరుగు రాష్ట్ర మహాసభలను ప్రజలు అందరూ కార్మిక ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రేపు 23 వ తారీఖున జరుగు ఒంగోలులో పార్టీ శ్రేణులు ప్రజా సంఘాలు అభిమానులు పాల్గొనే వేలాదిమందితో ప్రదర్శన నిర్వహించబడుతుందని అనంతరం గొప్ప బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభలో సిపిఐ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి. రాజా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే. నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే. రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొంటారు ఈ కార్యక్రమం సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శు వేలన్ పార్టీ పట్టణ నాయకులు భాష విజయ కుమార్ సుబ్రహ్మణ్యం యేసయ్య ఏఐటియుసి నాయకులు దశరథ సురేష్ రాజవేలు, త్యాగరాజు మున్నా మునిరత్నం ఏఐవైఎఫ్ నాయకులు నరేష్,రాజ్ కోటి, నేతాజీ పాల్గొన్నారు.

## సామాన్యులకు బలం సమాచార హక్కు చట్టం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణ పరిధిలోని సచివాలయాల నందు గురువారం నాడు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇందులో భాగంగా కొత్తపేట పరిధిలోని 5వ సచివాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న క్లస్టర్ ఇంచార్జి కన్నన్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి నిర్మూలనకు దోహదపడేలా ప్రజలలో చైతన్యం కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, కె.పి.ఎం అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబుల సూచనల మేరకు కుప్పం నియోజకవర్గంలో ప్రజలను చైతన్యం చేస్తున్నట్టు తెలిపారు. సమాచార హక్కు చట్టం సామాన్యులకు బలంగా నిలుస్తుందని, వారి చేతిలో ఆయుధంలా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం పై అవగాహన పెంచుకొని, సమా జంలో జరిగే అవినీతిపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి ముఖేష్, కో ఇన్చార్జి వరదరాజులు, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, షాది మహల్ మాజీ అధ్యక్షులు అన్సర్ భాష, టిడిపి నాయకులు కృష్ణ నాట్టార్, సురేష్, అమర్ చంద్ర, ధర్మ, మదన్, జనసేన నాయకులు మైకేల్, సామ తదితరులు పాల్గొన్నారు.






## అయ్యప్పరెడ్డిపాళెం జాతీయ రహదారి వద్ద రోడ్డు ప్రమాదం

**నాయుడుపేట,మేజర్ న్యూస్** నాయుడుపేట మండల పరిధిలోని అయ్యప్పరెడ్డిపాళెం జాతీయ రహదారిపై చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో విజయవాడ ప్రాంతానికి చెందిన ఏడుమందికి స్వల్పగాయాలైయ్యాయి. చెన్నై నుంచి విజయవాడకు పంచి కుటుంబరావు ఏడు మంది కుటుంబ సభ్యులైన రెడ్డివారి మాధవిల తో కలిసి వెళుతున్న క్రమంలో మార్గమధ్యమైన అయ్యప్పరెడ్డిపాళెం జాతీయ రహదారి వద్దకు వచ్చే సరికి ముందు వెళుతున్న లారీ ఒక్కసారిగా వెనక్కు రావడంతో కారు లారీని ఢీకొనింది. ఈ క్రమంలో వెనుకనే వస్తున్న మరోలారీ కారును వెనుక నుంచి ఢీకొనింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఎవ్వరికి ఎటువంటి గాయాలు కాలేదు. కారు పూర్తిగా నుజ్జునుజ్జుగా మారింది. ప్రమాదానికి గురైన వాహనాలు జాతీయ రహదారిపై నిలిచి పోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రోడ్డుకు అడ్డుగా నిలిచిన వాహనాలను క్రేన్‌ల సహాయంతో పక్కకు తొలిగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యత్వం కోసం ఎస్‌కేఆర్ దరఖాస్తు

**చౌడపల్లి రూరల్ మేజర్ న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ ధర్మకర్తల మండలి అభ్యర్థిత్వం కోసం బోయకొండ మాజీ చైర్మన్ శ్రీ హరిహర హనుమదీశ్వర అయ్యప్ప శ్రీ సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్కె వెంకటరమణారెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఆయనతోపాటు మరో 20 మంది దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. తొలుత ఆయన బోయకొండ గంగమ్మను దర్శించుకుని అనంతరం ఈవో కార్యాలయంలో ఉప కమిషనర్ ఏకాంబరంకు దరఖాస్తు ఫారాలను అందించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్కేఆర్ ప్రసంగిస్తూ బోయకొండ ఆలయ చైర్మన్లుగా రెండు పర్యాయాలు తాము పనిచేశామని అమ్మవారి కృపతో మూడో పర్యాయం బోయకొండ గంగమ్మ కు సేవచేసే భాగ్యం కల్పిస్తుందన్నారు. బోయకొండ గంగమ్మ ఆలయాన్ని మరో ఇంద్రకీలాద్రిగా తీర్చిదిద్దేందుకు



నూతన ధర్మకర్తల మండలి కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కూటమి ప్రభుత్వం తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకుల సహకారంతో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎద్దు సేకర నాయుడు, జల్లి మనోహర్, సోమల సురేష్, కృష్ణమూర్తి నాయుడు పలువురు మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మ ధర్మకర్తల మండలికి 57 దరఖాస్తులు

### - దరఖాస్తు చేసుకున్న రెడ్డి వారి సుధాకర్ రెడ్డి



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యత్వానికి ఇప్పటివరకు 57 దరఖాస్తులు అందినట్లు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. మండలంలోని గడ్డం వారి పల్లి పంచాయతీకీ చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రెడ్డి వారి సుధాకర్ రెడ్డి గురువారం అట్టహాసంగా తన దరఖాస్తు పత్రాలను ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు అందించారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల రామచంద్రయ్య తదితరులు దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. తొలుత వారందరూ తమ దరఖాస్తు ఫారాలను శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ పాదాల చెంత ఉంచి విశేష పూజలు చేశారు. అనంతరం ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో అధికారులకు తమ దరఖాస్తు ఫారాలను అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల తర్వాత బోయకొండ గంగమ్మ ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా ఆశావహురుల సంఖ్య అధికంగా ఉంది.